JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 26-09-2025
Medchal - Malkajgiri | Friday 26-09-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 121 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 121 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


# ప్రధాని మోదీ మరో శుభవార్త..
## జీఎస్టీ మరింత తగ్గింపు..

- వస్తు సేవల పన్ను తగ్గింపు అమలులోకి వచ్చిన తర్వాత చాలా వస్తువుల ధరలు తగ్గుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరో శుభవార్త చెప్పారు. భవిష్యత్తులో పన్నులు మరింత తగ్గిస్తామని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. యూపీలో ట్రేడ్ షోలోని సభలో మాట్లాడారు.




# శ్రీవారి భక్తులకు భారీ శుభవార్త..
## కొండపైకి వెళ్తే ఇకపై ఉచిత వసతి

- తిరుమలలో రోజుకి వేల మంది భక్తులు స్వామి వారిని చూసేందుకు వస్తుంటారు. ఆ వేల మంది భక్తులకి వసతి అనేది ఒక్క కష్టమైన విషయం. ఆ కష్టమైన విషయాన్ని సులువు చేసేందుకు మన తిరుమల తిరుపతి దేవస్థానం ( టీటీడీ )పిఎసి 5 ను అందుబాటులోకి వచ్చేసింది. దీనికి వేంకటాద్రి నిలయం అని పేరు పెట్టడం జరిగింది. 2018 లో జరిగిన ఓ నిర్ణయం మేరకు ఈ పి ఎస్ ఈ 5 నిర్మాణం ప్రారంభించాం. గత ప్రభుత్వం 2018 లో బోర్డు సమావేశంలో ఈ నిర్మాణానికి నాంది పలికింది. సామాన్య భక్తులకు మరింత సౌకర్యం దీనిని నిర్మించడం జరిగిందన్నారు. మంచి ఇంజనీర్లను పెట్టి దీనిని అద్భుతంగా కట్టించాము అని చెప్పారు.




2 లో
## మోడీకి మినహాయింపు ఇచ్చేసినట్టేనా



# విద్యారంగంలో ఒక గేమ్ ఛేంజర్

**ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడుల్లో త్వరలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ ప్రారంభిస్తున్న విషయాన్ని, విద్యార్థుల పికప్, డ్రాపింగ్ కు ట్రాన్స్ పోర్టు సదుపాయం కల్పించబోతున్న విషయాన్ని ఈ వేదిక నుండి ప్రకటించాను. తెలంగాణ విద్యారంగంలో ఇది ఒక గేమ్ ఛేంజర్ కావడం ఖాయం అన్న విశ్వాసం నాకుంది. భవిష్యత్ తరాల నిర్మాణానికి విద్య పై పెట్టె ఖర్చును తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడిగా భావిస్తుందన్న అంశాన్ని వారికి తెలిపారు. తమిళ, తెలుగు రాష్ట్రాల మధ్య శతాబ్దాలుగా సాంస్కృతిక, చారిత్రకమైన బలమైన సంబంధాలు ఉన్నాయి. ఇక ముందు కూడా ఈ బంధం కొనసాగాలని కోరుకుంటున్నాను. మాకు సామాజిక న్యాయం విషయంలో స్వర్గీయ కరుణానిధి మార్గం ఆదర్శం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కు నా అభినందనలు.**

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి తమిళనాడు అనుసరిస్తున్న తరహాలోనే తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రవేశపెడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం కలిపి మొత్తం 69 శాతం రిజర్వేషన్లు అమలు చేయబోతున్నట్టు స్పష్టం చేశారు. తమిళనాడు ప్రభుత్వం చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'విద్యా పునరుజ్జీవన వేడుక' కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి, ఇతర మంత్రులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.**

జయభేరి, హైదరాబాద్ :

రిజర్వేషన్ల విషయంలో తమిళనాడు నాయకుడు కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం. విద్యా రంగంలో తమిళనాడు అత్యుత్తమ విధానాలను అవలంభించడం అభినందనీయం. తమిళనాడు అవలంభిస్తున్న బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం నా హృదయాన్ని తాకింది. అన్నాదొరై, కామరాజ్ నాడార్, కరుణానికి లాంటి గొప్ప యోధుల జన్మస్థలం తమిళనాడు. కామరాజ్ తమిళనాడులో తీసుకొచ్చిన విద్యావిధానం దేశం అనుసరిస్తోంది. దేశంలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసిన మొదటి రాష్ట్రం తమిళనాడు. ఇంత మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు గర్వపడుతున్నా. కరుణానిధి విజన్‌ను అమలు చేస్తున్న స్టాలిన్, ఉదయనిధిలను అభినందిస్తున్నా.విద్య రంగంపై ప్రభుత్వాలు చేస్తున్న ఖర్చు దానంగా ఇచ్చేది కాదని, నిధులు కేటాయించడం ఒక న్యాయంగా, ఒక హక్కుగా భావిస్తున్నాం. దేశంలో విద్య మాత్రమే సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి సాధనకు మార్గమని భావిస్తున్నాం. తమిళులు, తెలుగు ప్రజల మధ్య వేల సంవత్సరాలుగా బలమైన సంబంధాలు ఉన్నాయి. దేశంలో 1991 సరళీకృత ఆర్థిక విధానాల తర్వాత తమిళనాడు తయారీ రంగంలో వృద్ధి సాధిస్తే, తెలంగాణ ఐటీ, ఫార్మా రంగాల్లో అభివృద్ధి చెందాయి. ముఖ్యంగా సామాజిక న్యాయం, ప్రజారోగ్యం, సంక్షేమ పథకాల అమలులో ఇరు రాష్ట్రాల మధ్య సారూప్యత ఉంది. తమిళనాడు అమలు చేస్తున్న విద్యా విధానం తెలంగాణకు ప్రేరణనిచ్చింది. విద్యలో తమిళనాడు అవలంభిస్తున్న విధానం దక్షిణాదికి చెందిన కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచింది. తెలంగాణలో మా ప్రభుత్వం

...మిగతాది 2 లో




# సాహితి ఇన్ ఫ్రా విషయంలో విచారణ

జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్25:

టాలీవుడ్ ప్రముఖ నటుడు జగపతిబాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరుకావడం చిత్ర పరిశ్రమలో కలకలం రేపింది. భారీ మోసానికి పాల్పడిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సాహితీ ఇన్ ఫ్రా కేసులో భాగంగా, అధికారులు ఆయనను సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆయన ఈడీ కార్యాలయానికి రావడం చర్చనీయాంశంగా మారింది.దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఈ విచారణలో, జగపతిబాబు గతంలో సాహితీ ఇన్ ఫ్రా సంస్థ యాడ్స్ లో నటించ అంశంపై ఈడీ అధికారులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఆ సంస్థ ప్రకటనల్లో నటించినందుకు గాను ఆయనకు అందిన పారితోషికం, చెల్లింపుల మార్గాలపై వివరాలు సేకరించినట్లు సమాచారం. ఆ లావాదేవీల గురించి కూపీ లాగినట్లు తెలుస్తోంది.ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కస్టమర్లను ఆకర్షించిన సాహితీ ఇన్ ఫ్రా, సుమారు 700 మంది నుంచి

...మిగతాది 2 లో


# మీకు మేమున్నాం

- పోలీసులను మిత్రులుగా అనుకోండి.
- మీ కష్టసుఖాలను మాకు చెప్పండి.
- నిస్సాహయ స్థితిలో ఉన్న వృద్ధులకు సేవ చేయడమే నిజమైన సేవ.
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు




జయభేరి, హైదరాబాద్:

వృద్ధుల కోసం 'గోల్డెన్ కేర్' (సీనియర్ సిటిజెన్ కేర్ అండ్ కంసర్న్) ప్రత్యేక కార్యక్రమాన్ని రాచకొండ సిటీ ఆఫీస్ నేరేడ్మెట్ లో రాచకొండ సిపి సుధీర్ బాబు ప్రారంభించారు. వృద్ధుల పట్ల ప్రతి వ్యక్తికి తన బాధ్యతను గుర్తించాలి. చట్టంలో కూడా అలాని ఉంది. తల్లిదండ్రులకు సేవ చేయాలి. లేదంటే ఆ కొడుకులు శిక్షార్హులు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మేము వృద్ధుల కోసం గోల్డెన్ కేర్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం.




# కాళేశ్వరం విచారణ

- రంగంలోకి సీబీఐ

జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 25:

తెలంగాణలో రాజకీయ వివాదాలకు కేంద్రంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు మరోసారి హాట్ డిబేట్‌గా మారబోతోంది. ప్రాజెక్టులో జరిగిన అక్రమాల నిగ్గు తేల్చేందుకు సీబీఐ రంగంలోకి దిగింది. ఈ కేసులో ప్రాథమిక సమాచారాన్ని సేకరిస్తోంది. ఈ కేసులో కీలకంగా భావించే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను, ఇతర వివరాలను తెప్పించుకుంటోంది. ఆలస్యమవుతుందని అనుకున్న విచారణ ఇప్పుడు వేగం పుంజుకునే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు కేంద్రంగా చాలా రాజకీయాలు జరిగాయి. ఇందులో పిల్లర్లు కుంగిపోవడంతో ఆ రాజకీయాలు పీక్స్‌కు చేరాయి. దీనిపై వస్తున్న ఆరోపణల్లో ఉన్న వాస్తలు తేల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం పీసీ ఘోష్ కమిషన్ వేసింది. ఆయన సుదీర్ఙంగా విచారణ చేశారు. ఇందులో కీలకంగా ఉన్న వారందర్నీ విచారించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో మంత్రులుగా ఉన్న ఈటల రాజేందర్, హరీష్‌రావును కూడా విచారించారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## శ్రీవారి భక్తులకు భారీ శుభవార్త..

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు బ్రహ్మోత్సవాలు మొదలైన సందర్భంగా స్వామివారికి మన రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం రాత్రి గాయత్రిలో విశ్రాంతి తీసుకొని గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ స్వామి వారిని దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం వారు భక్తులకు అందుబాటులో రానున్న పిఎసి 5 ను( వెంకటాద్రి నిలయం ) ప్రారంభించడం జరిగింది. పిఎసి 5 వెంకటాద్రి నిలయం లోపల భక్తులకు ఉండే సదుపాయాలు..2500 వేల మందికి ఇది అనుకూలం గా ఉంటుంది అని తెలియజేసారు.అంతే కాకుండా ఇంకో 1000 మంది కూడా ఉండచ్చు అని తెలిపారు. చంటి పిల్లల తల్లులకు పాలు ఇచ్చేందుకు ప్రత్యేక గది ఉంది. ఈ భవనంలో 1400 మంది ఒకేసారి అన్నప్రసాదాలు స్వీకరించేందుకు ఏర్పాటు చేశాం.ఈ భవనంలో ప్రథమ చికిత్స కేంద్రాలు,కళ్యాణకట్ట,అన్నవితరణ కేంద్రాలు , వేడి నీళ్ల సదుపాయం తో పాటు అన్ని వసతులు ఉన్నాయి. ఈ నిర్మాణానికి 102 కోట్లు ఖర్చు చేయడం జరిగింది, 5 అంతస్తులను భక్తులకు అందుబాటులోకి తీసుకొని వచ్చాము.దీని ద్వారా 2500 మంది భక్తులకు ఉచిత వసతి సౌకర్యం కలుగుతుందంటున్నారు. ఈ వెంకటాద్రి ఆలయంలో 216 స్నానపు గదులు, 2 కల్యాణ కట్టలు, 216 మరుగుదొడ్లు, జల ప్రసాదాలు నిర్మించడం జరిగింది.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఇకపై తిరుమల వచ్చే సాధారణ భక్తులకు ఈ వసతి సముదాయ భవనం చాలా మందికి ఉపయోగపడనుంది. టీటీడీ బ్రహ్మోత్సవాల సమయంలో ఇలాంటి సౌకర్యాన్ని ప్రారంభించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యారంగంలో ఒక గేమ్ ఛేంజర్

విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. నూతన విద్యా విధానం ద్వారా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. స్కిల్స్ పెంపొందించడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని, అలాగే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించాం. 140 కోట్ల జనాభా కలిగిన మన దేశం ఒలింపిక్స్ లో ఒక్క బంగారు పతకం కూడా సాధించలేకపోయాం. గోల్డ్ మెడల్స్ ను సాధించే బాధ్యత తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలు తీసుకుంటాయి. క్రీడలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీని ప్రారంభించాం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు వేర్వేరుగా నడుస్తున్న పాఠశాలలను ఒకే గొడుగు కిందకు తెచ్చి వంద అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాపిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందించడమే కాకుండా పిల్లలను స్కూళ్లకు రానుపోను రవాణా సౌకర్యాలను కూడా కల్పించాలని విద్యా విధానంలో సంకల్పించాం. ప్రభుత్వ స్కూళ్లల్లో కిండర్‌గార్టెన్, నర్సరీ స్థాయి నుంచి ప్రవేశాలను కల్పించే సరికొత్త విధానం తీసుకొచ్చాం. తమిళనాడులో ఉన్నట్లే, తెలంగాణలో కూడా IIT, IIIT, నల్సార్, ISB వంటి పలు ఉన్నత విద్యా సంస్థలున్నాయి. ప్రస్తుతం ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలను హైదరాబాద్‌కు తీసుకురావాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు దేశానికి రోడ్ మ్యాప్ ను అందించనున్నాయి. నాలెడ్జ్ హబ్ గా అవతరించనున్నాయి. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. విద్యార్థులు, యువతను ప్రోత్సహిస్తూ ఇలాంటి ఒక మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన సోదరుడు తిరు స్టాలిన్ గారికి, తమిళనాడు ప్రజలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నా. తమిళనాడు అమలు చేస్తున్న వివిధ విద్యా పథకాల లబ్ధిదారులు, విద్యాభివృద్ధికి కృషి చేసిన విద్యా వేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు.

## కాళేశ్వరం విచారణ

కమిషన్ అడిగిన ప్రశ్నలు, వాళ్లు ఇచ్చిన సమాచారంతో తుది నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ మంత్రివర్గంలో తీవ్రంగా చర్చించారు. అనంతరం దీనిలో ఉన్న మరిన్ని వాస్తవాలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు విచారణ బాధ్యతను సీబీఐకి అప్పగిస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీబీఐకి సమాచారం చేరవేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేసును టేకప్ చేసిన సీబీఐ దర్యాప్తుకు ఓకే చెప్పింది. ఇప్పుడు ప్రభుత్వం నుంచి, అధికారుల నుంచి, పీసీ ఘోష్ కమిషన్ నుంచి వివరాలు సేకరిస్తోంది. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నుంచి అనేక వివాదాలు అలుముకున్నాయి. కోర్టుల చుట్టూ తిరిగాయి. అయితే ప్రభుత్వం మారిన తర్వాత అన్నింటినీ చెక్ పెట్టే ప్రయత్నాల్లో విచారణ దశకు వెళ్లింది. ఈ విచార దశకు వెళ్లే క్రమంలో కూడా కోర్టుల్లో పిటిషన్‌లు దాఖలు అయ్యాయి. ఈ కాళేశ్వరంపై ప్రభుత్వం వేసిన ఏక సభ్య కమిషన్ పీసీ ఘోష్ కమిషన్‌కు చట్టబద్ధత లేదని కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ వేశారు.దాన్ని కోర్టు కొట్టేసింది. తర్వాత కమిషన్ రిపోర్టు బహిర్గతం చేయొద్దని కూడా పిటిషన్ వేశారు. దీనిపై ప్రభుత్వానికి కోర్టు కొన్ని సూచనలు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఇంత వరకు పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఏముందో బయటకు రాలేదు. అయినా ఇంతలో కేసుకు వెళ్లింది. ఇది ఎవరూ ఊహించలేదు. కానీ ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయంతో కేసు మరో మలుపులు తిరిగింది. అయితే నివేదికలోని కొన్ని విషయాలపై ప్రభుత్వం లీకులు ఇచ్చింది. ఎక్కడా అధికారికంగా ఎలాంటి వివరాలు అందించకపోయినా నివేదికలో ఏముందో తెలిసింది. అసెంబ్లీలో కూాడా చర్చకు పెట్టింది. వాటి ప్రకారం ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం నియమించిన పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో స్పష్టం చేసింది. దీని ఆధారంగానే ఈ కేసు విచారణ బాధ్యతను తీసుకున్న సీబీఐ రంగంలోకి దిగింది. తర్వాత ఎలాంటి పరిణామాలు జరుగుతాయో అన్న ఆసక్తి తెలుగు రాష్ట్రాల్లో ఉంది.

## మీకు మేమున్నాం

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో 10 మంది 70 ఏళ్ల పైగా వృద్ధుల అండ కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం.47 పోలీస్ స్టేషన్ పరిధిలోని 470 మంది వృద్ధులను సెలెక్ట్ చేస్తున్నాం.ప్రతి వారం వారి బాగోగులు చూసుకుంటాం.. ఏదైనా సమస్యలు ఉంటే మేము అండగా ఉన్నాం అని తెలియజేస్తాం.ఈ కార్యక్రమం వల్ల మోరల్ సపోర్ట్ తో పాటు.. నేరాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రధానంగా సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పిస్తాం. ఆరోగ్య సమస్యలు ఉంటే ఎక్కడికి వెళ్ళాలి.. ఎలా ముందుకు వెళ్ళాలి అనేది మేము తెలియజెస్తాం.. ధైర్యం చెప్తాం. త్వరలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తాం. ఈ వయస్సులో మేమేమ్ చేయలేకపోతున్నాం అనుకోకుండా మీరు అనుకున్నది సాధించండని అన్నారు. మీరు బయటికి వెళ్లాలకునుకున్నా మేము తోడుగా ఉంటాం. ఎవరూ తోడు లేని నిస్సాహాయస్థితిలో ఉన్న వృద్ధులకు సేవ చేయడమే నిజమైన సేవ.. పోలీసులను మిత్రులుగా అనుకోండి.. మీ కష్టసుఖాలను మాకు చెప్పండి. మీకు సేవకు చేసేందుకు పోలీసులుగా మీకు అండగా ఉంటాం. ప్రత్యేకంగా పండుగలపుడు మీకు మేము ప్రత్యేకంగా పలకరిస్తాం.. ఆనందంగా ఉండండి. మీకు ఏ సమస్యలు ఉన్నా మాకు చెప్పండి. దేవుడు మీకు సేవచేసేందుకు మాకు అవకాశం ఇచ్చారని అన్నారు. రాష్ట్రం.. దేశం అంతా ఇలాంటి వ్యవస్థ రావాలి. మనమందరం వృద్ధులం కావాల్సిందే.. అందుకే ఇది అందరూ బాధ్యతగా తీసుకోవాలి. భవిష్యత్తులో ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శం కావాలి. వృద్ధులు ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోండి. ఇది ఎప్పటికి కొనసాగుతుంది. భవిష్యత్తులో ఇంకా అనేక మంది వృద్ధులకు ఈ తరహా సేవలు అందిస్తామని అన్నారు.

## సాహితి ఇన్ ఫ్రా విషయంలో విచారణ

రూ. 800 కోట్లకు పైగా వసూలు చేసి మోసానికి పాల్పడిందనేది ప్రధాన ఆరోపణ. ఈ నిధులను షెల్ కంపెనీలకు మళ్లించి అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఇదే కేసులో భాగంగా, మోసం ద్వారా సంపాదించిన సొమ్ముతో కొనుగోలు చేసిన రూ.161 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ ఇప్పటికే అటాచ్ చేసింది.గతంలో ఎలాంటి వివాదాల్లోనూ పేరు వినిపించని జగపతిబాబును ఈడీ విచారించడం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం ప్రకటనల్లో నటించినందుకే ఆయన్ను సాక్షిగా విచారించారా లేక మరేదైనా కోణం ఉందా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.

# మోడీకి మినహాయింపు ఇచ్చేసినట్టేనా

**ఎన్నో ఆశలు, మరెన్నో ఆకాంక్షల మధ్య దేశ ప్రజలు 2014లో మోడీకి తొలిసారిగా ప్రధాని అవకాశం ఇచ్చారు. మోడీ వేవ్ ఏ రేంజ్ లో ఉందంటే.. ఆయన ధాటికి ఎన్నో రాజకీయ వటవృక్షాలు కూలిపోయాయి. బీజేపీకి ఏమాత్రం పట్టులేని ప్రాంతాల్లో కూడా మోడీ గాలి వీచింది. అంతకుముందు పన్నెండేళ్ల పాటు గుజరాత్ సీఎంగా ఆ రాష్ట్రంలో తిరుగులేని రాజకీయం చేసిన మోడీ.. అదే ఒరవడిని ఢిల్లీ వచ్చాకా కొనసాగించారు.**



రాజకీయ జీవితంలో ఓటమన్నదే ఎరుగని తిరుగులేని నేతగా పేరు తెచ్చుకున్నారు. మోడీ తెచ్చిన ఊపుతో దేశంలో పలు రాష్ట్రాల్లో బీజేపీ జెండా రెపరెపలాడింది. దశాబ్దాలుగా బీజేపీకి ప్రాతినిధ్యమే లేని రాష్ట్రాల్లో కూడా అధికార పీఠం దక్కడంతో.. బీజేపీలో నమో జపం కూడా ఎక్కువైపోయింది. మోహన్ భగవత్ 75 ఏళ్లకు రిటైర్మెంట్ పై చేసిన వ్యాఖ్యల గురించి పెద్ద చర్చ జరిగింది. ఇప్పుడు రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై అంతకంటే ఎక్కువ చర్చ జరుగుతోంది. ఎందుకంటే సమీప భవిష్యత్తుపై భరోసా లేని రాజకీయం నడుస్తున్న ఈరోజుల్లో ఏకంగా 2047 దాకా మోడీనే దేశానికి ప్రధానిగా ఉంటారన్న రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ అంశంపై ప్రాక్టికల్ పాజిబులిటీ గురించి ఎలాగో అభిప్రాయాలు వస్తున్నాయి. అప్పటిదాకా ఉండేదెవరు, ఊడేదెవరూ అనే కామెంట్లు ముందే వచ్చాయి. ఇంకా అప్పటిదాకా బీజేపీనే గెలుస్తూ ఉంటుందా అనేది మరో అభిప్రాయం. ఈ మాత్రం రాజ్‌నాథ్ సింగ్ కు తెలియదనుకోలేదం. కానీ ఆయన వ్యాఖ్యల్లో అంతర్యాన్ని అర్థం చేసుకోవాలంటున్నారు విశ్లేషకులు. బీజేపీలో మోడీకి ఎలాంటి స్థానం ఉందో చెప్పడమే రాజ్‌నాథ్ ప్రధాన ఉద్దేశం. కనీసం మరో పదేళ్ల దాకా బీజేపీలో నాయకత్వం గురించిన చర్చకు ఆస్కారం లేదన్నట్టుగా రాజ్‌నాథ్ సంకేతాలిచ్చారు. ఇదే విషయాన్ని గతంలో ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ కూడా పరోక్షంగా చెప్పారు. మోడీని ఉద్దేశించి తాను రిటైర్మెంట్ వ్యాఖ్యలు చేయలేదని వివరణ కూడా ఇచ్చారు. అప్పుడు మోహన్ భగవత్, ఇప్పుడు రాజ్‌నాథ్ చేసిన వ్యాఖ్యల్ని పరిశీలిస్తే.. పార్టీ పరంగా, ఆరెస్సెస్ పరంగా మోడీకి రిటైర్మెంట్ నుంచి మినహాయింపు వచ్చేసిందని చెప్పుకోవచ్చు. 1980 నుంచి తనకు మోదీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని రాజ్‌నాథ్ గుర్తుచేసుకున్నారు. ప్రజలతో సులభంగా కలిసిపోయే అరుదైన సామర్థ్యం మోదీ సొంతమని ప్రశంసించారు. ఎంతటి సంక్లిష్ట సమస్యలనైనా సులువుగా పరిష్కరించగలరని, క్లిష్టమైన సమయాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటారని కొనియాడారు. అంతర్జాతీయ సమస్యలపై కూడా ప్రపంచ దేశాల నాయకులు మోదీ సలహాలు తీసుకుంటారని తెలిపారు. ఇందరు ప్రపంచ నాయకుల నుంచి పుట్టినరోజు శుభాకాంక్షలు అందుకున్న మరో ప్రధానిని తాను చూడలేదని అన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రభుత్వం స్పందించిన తీరు, 'ఆపరేషన్ సిందూర్'కు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం మోదీ వ్యవహార శైలికి నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. 2013లో మోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించే సమయంలో సీనియర్ నేత ఎల్.కె. అద్వానీని అగౌరవపరచలేదని, ఆనాడు దేశ ప్రజలే మోదీ నాయకత్వాన్ని కోరుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజ్‌నాథ్ వ్యాఖ్యలు అనుకోకుండా చేసినవి కాదనే వాదన కూడా లేకపోలేదు. ఎందుకంటే కొద్దిరోజుల ముందే.. 2047 గురించి, వికసిత్ భారత్ లక్ష్యం గురించి స్వయంగా మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. వికసిత్ భారత్ కల సాకారం కోసం 2047 వరకు నిరంతరం శ్రమించే బాధ్యతను దేవుడు తన మీద పెట్టాడని ప్రధాని మోదీ అన్నారు.

ఇండియా టీవీ సలాం ఇండియా షోలో ఆయన మాట్లాడారు. దేవుడు తననో ప్రత్యేక కార్యం మీద పంపాడని తనకు అనిపిస్తోందన్నారు. దేవుడు తనకు దారిచూపించడమే కాకుండా శక్తినిచ్చాడని, 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యం నెరవేర్చే వరకు దేవుడు తనను పైకి పిలవడని విశ్వాసం ఉందని చెప్పారు. ఈ భూమ్మీద ఇంకా తాను ఎక్కాల్సిన మెట్లేవీ లేవన్నారు. ప్రస్తుతం 74 ఏళ్ల వయసున్న మోదీ ఈ వ్యాఖ్యల ద్వారా మరో రెండు దశాబ్దాలు దేశ రాజకీయాల్లో క్రియాశీలంగా ఉంటానని పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 400 సీట్ల నినాదం బీజేపీది కాదని, జనం నుంచి వచ్చిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు చూస్తే.. దీనికి కొనసాగింపుగానే ఇప్పుడు రాజ్‌నాథ్ మాట్లాడారనుకోవటానికి అవకాశం కనిపిస్తోంది.మోడీ నాయకత్వానికి కేవలం బీజేపీ, ఆరెస్సెస్ నుంచే కాదు దేశ ప్రజల నుంచి కూడా పెద్దగా అభ్యంతరాల్లేవంటే అతిశయోక్తి కాదు. అందుకు కావాల్సినట్టుగా గత పదకొండేళ్లుగా మోడీ రంగం సిద్ధం చేసుకున్నారు. అత్యంత సాధారణ జీవితం నుంచి.. దేశంలోనే అత్యంత ఉన్నతమైన ప్రధాని పదవి చేపట్టిన ఘనత నరేంద్ర మోడీ సొంతం. మోడీ.. ఎన్నో విషయాల్లో తన ప్రత్యేకత చూపించారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నేతలు నడుచుకోక తప్పదు. కానీ చాలా కొద్ది మంది నేతలు మాత్రమే తమ మాట ప్రజలే వినేలా చేయగలరు. స్వతంత్ర భారత చరిత్రలో అలాంటి నేతలు అతికొద్ది మందే ఉన్నారు. అలాంటి వారిలో మోడీ కూడా ఒకరని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అంతగా ఆయన దేశప్రజలతో కనెక్ట్ అయ్యారు.ప్రధానిగా పరిపాలనపై కూడా మోడీ తనదైన ముద్ర వేశారు. అవినీతికి తావిచ్చేది లేదని అధికార బాధ్యతలు చేపట్టిన తొలిరోజే కార్యదర్శులకు స్పష్టం చేశారు. అన్నట్టుగానే చాలావరకు కేంద్ర పథకాల్లో నిధులు వృథాను అరికట్టారనే పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో రాష్ట్రాలను లెక్కలడిగి ముఖ్యమంత్రుల్ని చిన్నబుచ్చారనే విమర్శలూ ఎదుర్కొన్నారు. పైకి టీమిండియా అని చెబుతూ.. పెద్దన్న పాత్రే పోషిస్తున్నారని బీజేపీయేతర సీఎంలు మోడీ గురించి ఎన్ని విమర్శలు చేసినా.. ప్రజలు మాత్రం నమ్మలేదు. మోడీ నిజాయతీపరుడు, ఆయన ఏం చేసినా పేదల మంచి కోసమే చేస్తారని గట్టిగా విశ్వసించారు. పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్థానిక బీజేపీ నేతల్ని కాకుండా.. మోడీని చూసే కాషాయ పార్టీని గెలిపించారు. మోడీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకపోయినా, అసలు ఆ స్థాయి వ్యక్తులెవరూ లేరని ప్రత్యర్థులు గుర్తుచేసినా.. ప్రజలు మాత్రం పట్టించుకోలేదు. సీఎంగా ఎవరున్నా.. తానే ఢిల్లీ నుంచి అన్నీ మానిటర్ చేస్తానన్న మోడీ మాటపై నమ్మకం ఉంచారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో చాలా కాలం తర్వాత బీజేపీ ఘన విజయం సాధించింది. ఏకంగా 400 సీట్లతో అధికార పీఠం అధిష్ఠించింది. యూపీ సీఎంగా ఎవర్ని కూర్చోబెడతారా అని ఆసక్తిగా ఎదురుచూసిన విశ్లేషకుల్ని ఆశ్చర్యపరుస్తూ.. యోగి ఆదిత్యనాథ్ ను ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టారు మోడీ. అప్పటిదాకా యూపీలో చక్రం తిప్పిన ఎస్పీ, బీఎస్పీ పార్టీల్ని పూర్తిగా బలహీనపడేలా చేయడంలో మోడీ గాలి బాగా ఉపయోగపడింది. కేంద్రంలో అధికారం వచ్చినప్పట్నుంచీ హరియాణా, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఉత్తరప్రదేశ్, గోవా లాంటి పలు రాష్ట్రాల్లో కాషాయ జెండా రెపరెపలాడింది. చివరకు కశ్మీర్లో కూడా పీడీపీతో పొత్తు పెట్టుకుని సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మోడీ చరిత్ర సృష్టించారనే చెప్పాలి. ఈ విజయాలన్నీ ఒక ఎత్తైతే.. త్రిపురలో దశాబ్దాల కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గద్దె దించడం, ఈశాన్య భారతంపై తిరుగులేని పట్టు సాధించడం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇక ఒడిషాలో బలమైన నవీన్ పట్నాయక్ ను గద్దె దించి.. అక్కడ బీజేపీ గెలవటం.. ఇటీవలే జరిగిన పరిణామం. ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీ ఓట్లకు, మోడీ పేరు కారణంగా మరో పది శాతం ఓట్లు జత కలుస్తున్నాయని అన్ని పార్టీలూ ఒప్పుకోక తప్పని పరిస్థితి ఉంది. ఆ రేంజ్ లో దేశ ప్రజలందరి నమ్మకాన్ని చూరగొన్నారు మోడీ.

## ప్రధాని మోదీ మరో శుభవార్త..




✍ జయభేరి, న్యూఢిల్లీ:

వస్తు సేవల పన్ను (జీఎస్టీ)లో కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కీలక మార్పులు చేసింది. నాలుగు పన్ను శ్లాబుల్లో రెండింటిని తొలగించి 5, 18 పన్ను శ్లాబులను మాత్రమే కొనసాగిస్తోంది. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి వీటిని అమలు చేస్తోంది. దీంతో చాలా రకాల వస్తువులు, కార్లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు తగ్గాయి. ఈ క్రమంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి గుడ్‌న్యూస్ చెప్పారు. పన్నులు మరింత తగ్గిస్తామన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని గౌతమ్ బుద్ధానగర్‌లో జరుగుతోన్న ట్రేడ్ షోలో పాల్గొన్న సందర్భంగా జీఎస్టీ మరింత తగ్గిస్తామని ప్రకటించారు. జీఎస్టీ సంస్కరణల ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఈ ట్రేడ్ షోకు రష్యా భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో రష్యాతో బంధంపై ప్రధాని మోదీ మాట్లాడారు. రష్యాతో బంధం కాల పరీక్షలను తట్టుకుని మరింత బలపడిందన్నారు. రష్యా సాయంతో ఉత్తర్‌ప్రదేశ్లో ఏర్పాటైన ఫ్యాక్టరీలో ఏకే 203 రైఫిల్స్ ప్రొడక్షన్ మొదలు పెడతామని తెలిపారు. దేశ స్వయం సమృద్ధిలో యూపీ పాత్రను మోదీ కొనియాడారు. భారత్‌లో తయారవుతోన్న ఫోన్లలో 50 శాతానికి పైగా యూపీ నుంచే వస్తున్నట్లు చెప్పారు. దేశంలోనే చిప్ నుంచి షిప్ వరకు తయారు చేయాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. 'జీఎస్టీలో మార్పులు నిర్మాణాత్మకమైన సంస్కరణలు. జీఎస్టీ రిజిస్ట్రేషన్ చాలా సులభమైంది. ట్యాక్సుల వివాదాలు గణనీయంగా తగ్గాయి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు వేగంగా రీఫండ్స్ లభిస్తున్నాయి. 2014 ముందు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను దాచిపెడుతోంది. అందుకోసం ఆ పార్టీ మిత్రులు అబద్ధాలు చెబుతున్నారు. మేము ప్రజల ఆదాయంతో పాటు పొదుపును పెంచాం. ఇక్కడితో ఆగిపోము. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కొనసాగిస్తాం. రానున్న భవిష్యత్తులోనూ పన్నులు తగ్గిస్తాం. జీఎస్టీ సంస్కరణల ప్రక్రియ కొనసాగుతుంది.' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ప్రజలపై భారాన్ని మరింత తగ్గిస్తామని వెల్లడించారు. గ్రేటర్ నోయిడాలో ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2025ను ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు. ట్రేడర్లు, ఇన్వెస్టర్లు, ఎంటర్‌ప్ర్యూనర్స్, యువతకు స్వాగతం పలికారు. ఈ ట్రేడ్ షోలో 2200 మంది తమ ఉత్పత్తులు, సర్వీసులను ప్రదర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ప్రభుత్వ అధికారులు, భాగస్వాములకు అభినందనలు తెలిపారు. ట్రేడ్ షోను విజయవంతం చేయాలని కోరారు. రష్యాతో బంధం మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## అరికెపూడి గాంధీ ఆక్రమణలపై చర్చ

✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 25:



శేర్లింగంపల్లి నియోజకవర్గంలో గులాబీ పార్టీ గుర్తుమీద 2023 లో జరిగిన ఎన్నికల్లో అరికెపూడి గాంధీ ఎమ్మెల్యేగా గెలిచారు. అంతకుముందు ఎన్నికల కూడా ఆయన విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లోను ఆయన ఎమ్మెల్యేగా గెలుపును సందం చేసుకున్నారు. మొత్తంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ సృష్టించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఆయన తెలుగుదేశం పార్టీ గుర్తు మీద పోటీ చేసి గెలిచారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో 2016లో ఆయన గులాబీ పార్టీలో చేరారు. అప్పట్లో ఆయన చేరికను కెసిఆర్ రాజకీయ పునరేకి కరణ గా పేర్కొన్నారు.ఇక 2023 లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన గాంధీ... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈయనకు ప్రజాప్రతిల కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. అతడికి ఆ పదవిని ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి తప్పు పట్టింది. ఆ తర్వాత గులాబీ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, గాంధీ మధ్య మాటల యుద్ధం సాగింది. ఒకానొక దశలో ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు పరస్పరం దాడులకు పాల్పడతాం అన్నట్టుగా సంకేతాలు కూడా ఇచ్చారు. ఇరువురికి చెందిన అనుచరులు రచ్చ రచ్చ చేశారు. అప్పట్లో ఈ రెండు వర్గాల మధ్య జరిగిన సంఘటనలు హైదరాబాద్ లో సంచలనం సృష్టించాయి.కాంగ్రెస్ పార్టీకి గాంధీ దగ్గర కావడం వెనుక చాలా కారణాలు ఉన్నాయని అప్పట్లో భారత రాష్ట్ర సమితి ఆరోపించింది. ఇప్పుడిక సరికొత్త విషయాన్ని బయటపెట్టింది. గులాబీ పార్టీ నేత లక్ష్మారెడ్డి కీలక ఆధారాలను సేకరించి ఏకంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో సర్వేనెంబర్ 307 లోని 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని గాంధీకి అక్రమంగా బదిలీ చేశారని లక్ష్మారెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నెంబర్ 307 లో సీలింగ్ కింద ప్రభుత్వ భూమి ఉంది. మిగిలిన ప్రైవేట్ భూమిలో ఇప్పటికే కొంతమంది పూర్తిగా ఇండ్లు నిర్మించుకున్నారు.అక్కడ ఎటువంటి ప్రవేట్ భూమి లేదని.. అయితే తమ పేరు మీద ఉన్న 11 ఎకరాలు ఎప్పుడో అమ్మేసి వెళ్లిపోయిన జాహేద్ బేగం, షేక్ ఇమామ్, ఇషాన్ అమీన్ అనే వ్యక్తులను తీసుకొచ్చి.. వారి భూమిని గాంధీ కొన్నట్టుగా చూస్తూ మోసానికి తెరలేపారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. వాస్తవానికి ఆ ముగ్గురి వద్ద ఎటువంటి భూమి లేదని.. అక్రమంగా రిజిస్ట్రేషన్ లు చేయించి 11 ఎకరాల భూమిని స్వాహా చేయడానికి పథకం రూపొందించారని లక్ష్మారెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ 11 ఎకరాల భూమి ప్రభుత్వానికి సంబంధించిందని.. ఇందులో అక్రమంగా చేర్చిన వారి పేర్లను తొలగించాలని.. ఆర్డిఓ సర్టిఫై చేసిన నాలా ప్రొసీడింగ్స్ రద్దు చేయాలని.. ఆ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణానికి చేపడుతున్న ప్రణాళికలను అడ్డుకోవాలని ఆయన కోరారు.. లక్ష్మారెడ్డి హైకోర్టులో వేసిన పిటిషన్ లో ఎమ్మెల్యే గాంధీ, ఆయన భార్య శ్యామల దేవి, కుమార్తె నందిత, ఏడుగురు ప్రవేట్ వ్యక్తులు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, కుత్బుల్లాపూర్ తహసీల్దార్ ను ప్రతివాదులుగా పేర్కొన్నారు.ఈ కేసును విచారించిన ధర్మాసనం భూ బదిలీపై కుత్బుల్లాపూర్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయాలని.. ఒకవేళ ఆయన గనుక స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని పేర్కొంది. ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసే విషయమైతే.. తమ పిటిషన్ వెనక్కి తీసుకుంటామని.. లక్ష్మణ్ రెడ్డి తరఫున న్యాయవాది పేర్కొన్నారు. దానికి న్యాయవాది అనుమతులు జారీ చేస్తూ.. ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో లక్ష్మారెడ్డి కోర్టును ఆశ్రయించే పనిలో ఉన్నారు. ఒకవేళ అదే జరిగితే ఈ భూ వ్యవహారం రాష్ట్రంలో సంచలనంగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది.

# డెబ్బై యేండ్ల చరిత్ర...

## వేలాది జర్నలిస్టుల విశ్వాసం.. టీయుడబ్ల్యూజేకు మాత్రమే

■ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**జయభేరి, హైదరాబాద్ :**



దాదాపు డెబ్బై యేండ్ల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగివుండి, రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసం చూరగొంటున్న ఘనత దేశంలో తమ సంఘానికి మాత్రమే దక్కిందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ స్పష్టం చేసారు.
టీయూడబ్ల్యూజే సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులై, మహబూబ్ నగర్ జిల్లాలో ప్రధాన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులు ఇవ్వాళ బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయానికి తరలివచ్చి విరాహత్ అలీ సమక్షంలో యూనియన్ సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐక్యత, పోరాటాలు, త్యాగాల పునాదులపై తమ సంఘం నిర్మితమైందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పేరుతో లెటర్ హెడ్ లు, విజిటింగ్ కార్డులు సృష్టించి, పైరవీలు చేసుకుంటూ పబ్బం గడుపుకునే సంఘాలను జర్నలిస్టులు గుర్తించి, వారిని తిరస్కరిస్తూ, తమ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న టీయూడబ్ల్యూజేఐజేయు సంఘం జెండా పట్టుకొని కదం తొక్కుతున్నట్లు విరాహత్ అలీ అన్నారు. కొన్ని అరాచక శక్తుల చర్యల మూలంగా ప్రస్తుతం మీడియా భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారిందని, పవిత్రమైన జర్నలిజం వృత్తిని పరిరక్షించేందుకు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాలమూరు జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరింపజేయడంలో తమ సంఘం దివంగత నేతలు రఘురామయ్య, హన్మంత్ రెడ్డిల కృషి చిరస్మరనీయమన్నారు.
జిల్లాల విభజనకు ముందు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మొత్తంలో తమ సంఘం సభ్యత్వాలు 400వరకు ఉంటే, జిల్లాల విభజన తర్వాత దాదాపు 1400కు చేరడం బట్టి చూస్తే తమ సంఘం పట్ల జర్నలిస్టులకు ఉన్న విశ్వాసాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని విరాహత్ తెలిపారు. 31జిల్లాల్లో తమ సంఘానికి ఇలాంటి ఆదరణే ఉందని ఆయన స్పష్టం చేసారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ. రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం ప్రధాన కార్యదర్శి అశోక్, మహబూబ్ నగర్ జిల్లా నాయకులు విజయరాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.





## జయము జయము తల్లి

చాకలి ఐలమ్మ నీకు జేజేలు పలుకుతుంది తెలంగాణము
నిజం నిజం తల్లి నీ పోరాటం.
తెలంగాణ తల్లి నైజాం లను తన్ని తరిమిన
నీ ధీరత్వం నీ ధీరత్వానికి
వందనం వందనం చాకలి ఐలమ్మ॥
దొర గుండెల్ని అదరగొట్టి, గడీలను కొల్లగొట్టి
ప్రతి పల్లెను కూడగొట్టి, గరిబోనికి పంచి పెట్టి,
నైజాం లను తన్ని తరిమిన... నీ ధీరత్వం
వందనం వందనం చాకలి ఐలమ్మ॥
పోరుకు సై సై అంటు సాగిన ప్రయాణం
ఆంధ్ర రాష్ట్రంలో దోపిడీ పీడనంలో
నీ ఘనమైన చరిత్ర మా దాపు నిలిచి
సాగరహారం మై సాగింది...
సకల జనుల సమరమై నిలిచింది...
దొడ్డి కోమరన్న వీరత్వం, బందగి బందుకు రావి రణం,
బీమిరెడ్డి భూమిక, ఆరుట్ల, మెదలుగు
వారు నీకు దాపుగా నిలిచి, ఆంధ్రమహా సభ మొదలు
పెట్టిన నాటి నుంచి నేటి వరకు మీ లాంటి వీరుల త్యాగం
తెలంగాణ తనువు, తనువుకు, తెలుస్తోంది
తరము తరము తరగని సంపడి నిలుస్తోంది..
అందుకే నీ జయంతి ఓ పండుగ కావాలని
చి రకాల బతుకమ్మగా నిలవాలని...
అందుకే నీ వర్ధంతి సమస్త ప్రజానీకానికి మేల్కొల్పు
కావాలని కోరి కొట్లాడి సాధించిన నీ సాలల్లో
సమరం చేసి అందుకో వందనం శిరస్సు
వంచి చేస్తున్నాం సలాం ప్రకటించిన ప్రభుత్వానికి
ప్రణామం... ఈ మహిళలోకానికి మేల్కొల్పుగాత్రమైన
సంబండ వర్గాల సమరానికి గుర్తు...
వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం
ఈ సమాజానికి జ్ఞానబోధమై నిలిచిన ఓ గొప్ప కీర్తి ప్రతిష్టల
నిలయమైన భావి భారత నారీమణుల జయకేతనమై నిలి
చాలని ప్రకటన చేసిన ప్రభుత్వానికి శిరస్సు వంచి వందనం
వీరనారి చాకలి ఐలమ్మ పేరుపై ఇంకా ఉన్న డిమాండ్లు
నెరవేరాలంటే ప్రతి ఒక్కరికి ధిక్కరించే స్వరం
ఆదే మాకు బలం.. ఒక్కొక్క పోరాటానికి తీరుబాటు గళం,
కూడగట్టెను బలగం
వందనం వందనం చాకలి ఐలమ్మ॥
రండి సాగుదాం ఐలమ్మ బాటలో రండి నడుద్దాం ఐదారిలో
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు.ఆయుషు నీ పోసింది
అమరవీరుల ఆశయ సాధననే, ధ్యేయంగా,
సాగుతోంది ఈ ధరణి ఉన్నంత వరకు...




**నాగిళ్ళ శంకర్**
రచయిత కలం, ఐదారి చాకలి ఐలమ్మ సంఘం చైర్మన్
99855 84040

# గౌరవనీయులైన మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి గారికి

■ విషయం: రెసిడెన్షియల్ భవనం(ఇంటి నంబర్ 13-10/75) లో అక్రమంగా ఓయో నడపడంపై తక్షణ చర్యల కోసం ఫిర్యాదు

**జయభేరి, మేడ్చల్ :**





GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
POCHARAM MUNICIPALITY
MEDCHAL MALKAJGIRI DISTRICT

PROPERTY TAX ASSESSMENT NOTICE

| | |
|---|---|
| Name of the Assessee | NOOKALA JAYA SANKAR, AVVARU ARUNA |
| S/o, W/o, D/o | N MOHAN RAO |
| Address & Location of the Property | Pocharam, POCHARAM |
| Zone No./ Village Name | POCHARAM MUNICIPALITY |
| Door No. allotted | 13-10/75 |
| PTIN Number | 1228321652 |
| Property Tax effect Period | 2025-2026-1 |

| Floor No. | Total Plinth Area | Usage | Total ARV | Total Capital Value | Tax levied per Half year |
|---|---|---|---|---|---|
| 0 | 1334 | Residential | 0 | 1244060 | 3024 |
| 1 | 1334 | Residential | 0 | 733700 | 1783 |
| 2 | 1334 | Residential | 0 | 733700 | 1783 |
| 3 | 1334 | Residential | 0 | 733700 | 1783 |
| Total Yearly Property Tax | | | 16746 | Total Half year Tax | 8373 |

TERMS AND CONDITIONS

మేము మేడ్చల్మల్కాజిగిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని జీగూడ, సంస్కృతి టౌన్ షిప్ ఏరియా కాలనీ నివాసులం. మా కాలనీలో ఇంటి నంబర్ 130 100/75 ను ఓయో/లాడ్జ్ వాడుతున్నారు. ఆ భవనానికి మున్సిపాలిటీ నుంచి రెసిడెన్షియల్ అనుమతి మాత్రమే ఉంది. వాణిజ్య కార్యకలాపాలకు ఏలాంటి సీఎల్యూ ట్రేడ్ లైసెన్స్, పోలీస్ ఎన్ఐసీ ఫర్ సేఫ్టీ సర్టిఫికేట్, హెల్త్ సర్టిఫికేట్ లేకుండా నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో C అవదసర రాకపోకలు పెరుగుతున్నాయి.. భద్రత సమస్యలు తలెత్తుతున్నాయి. అనుమానాస్పద వ్యక్తులు వస్తున్నారు. అర్ధరాత్రి దాటాక ఓయో గదుల్లో పార్టీలు, బర్త్ వంటి సెలబరేషన్లు నిర్వహిస్తుండటంతో పక్కన నివసించే కాలనీ వాసులు నిద్రకు తీవ్ర భంగం కలుగుతోంది. హింది. మాట్లాడే.. నార్త్ ఇండియాకు చెందిన వారిని వర్కర్లు, రిసెప్షన్లు, మార్కెటింగ్ ఎజెంట్లుగా నియమించుకోవటంతోపాటు గదుల నుంచి వినిపిస్తున్న శబ్దాలు ఏమిటని అడిగిన వారిపై తీవ్ర పదజాలంతో మాట్లాడటంతోపాటు ఎదురుదాడికి దిగే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో మహిళలు, పిల్లలు భయపడుతున్నారు. ఓయోలోని గదులకు బిగించిన కిటికి డోర్ల అద్దాల ద్వారా లోపల ఉన్న వారికి బయటి వారు కనిపించటం. బయట ఉన్న వారికి గదుల్లో ఉన్న సన్నిశాలు కనిపిస్తున్న తీరు అసహ్యాన్ని కలుగిస్తోంది. ఓయో భవనానికి వాహన పార్కింగ్ లేకపోవటంతో రాక పోకలకు తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి. కాలనీ వాసులకు, ప్రైవేట్ హైస్కూల్ విద్యార్థులకు శాంతి, స్వచ్ఛతపై భంగం కలుగుతోంది. కావున ఓయో/లాడ్జీ అనుమతిని రద్దు చేయాలని కోరుతున్నాం. సత్వరమే ఆ భవనాన్ని పరిశీలించి.... అక్రమ వాడకాన్ని నిలిపివేసి, భవనాన్ని సీజ్ చేయాలని కోరుతున్నాం. సాయి గురుకుల్ ఫుచర్ క్యాంపస్ (ప్రైవేట్ హైస్కూల్) పక్కనే ఉండటంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పాఠశాలకు 60 మీటర్ల సమీపంలోనే ఓయో ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. భవిష్యత్తులో ఈలాంటి అక్రమ కార్యకలాపాలను నివారించాలని ధన్యవాదములతో మనవి చేస్తున్నాం.

# నిబంధనల ధిక్కరణ విత్తన కంపెనీల పై చర్యలు చేపట్టండి

■ రైతు రాష్ట నాయకులు"జర్నలిస్ట్ విక్రమ్ రెడ్డి వేముల

**జయభేరి, జగిత్యాల :**



చట్ట ప్రకారం కాకుండా ప్రభుత్వ నిబంధనలు ధిక్కరిస్తూ రైతులతో సాగు చేపిస్తున్న విత్తన కంపెనీల పై సంబంధిత ఆర్గనైజర్ ల పై కఠిన చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయండి అని రైతు రాష్ట్ర నాయకులు మరియు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ పరాజితులు "జర్నలిస్ట్ విక్రమ్ రెడ్డి వేముల అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఉన్నత అధికారి కార్యాలయంలో డి.ఏ.ఓ వి.బాస్కర్ గారికి పిర్యాదు పత్రం సమర్పించి మాట్లాడుతూ.. నిబంధానావలికి విరుద్ధంగా ఎటువంటి అగ్రిమెంట్ చేసుకోకుండా మాయమాటలు చెప్పి రైతులతో విత్తన కంపెనీల ఆర్గనైజర్ లు సాగు చేపిస్తు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని ప్రభుత్వ నిబంధనలు అనుసరించని కంపెనీల పై చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేసి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని వ్యవసాయ శాఖ వెంటనే అందుకు పూనుకోవాలని లేని పక్షంలో విత్తనోత్పత్తిసాగు చేపడుతున్నవారు నే కాకా వ్యవసాయ రంగం పూడ్చలేని నష్టాలకు గురి అవుతుందని క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందం ద్వారా పరిశీలిస్తే వాస్తవాలు స్పష్టం అవుతాయని అన్నారు అంతేగాకుండా అభ్యుదయ రైతులను ప్రోస్పహించే విధంగా గతంలో మాదిరిగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ముక్యంగా సబ్సిడీలతో పాటు క్షేత్ర పర్యటనలు పై దృష్టి సారించాలని మరొకటి ఏమనగా ధర్మపురి వ్యవసాయ కార్యలయం అటు మండల ఇటు డివిజన్ కార్యాలయంగా ఉండగా అట్టి కార్యాలయం సవుకార్యల లేమితో పాటు పరిసరాలు అద్వాన్నంగా ఉన్నాయని ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేపించించాల్సిన అవసరం వ్యవసాయ శాఖ పై ఉందని జిల్లా అభ్యుదయ రైతులను ఏక తాటి పైకి తీసుకవచ్చి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి జగిత్యాల జిల్లా వ్యవసాయ రంగంలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు జిల్లా యంత్రాంగం సహకారం ప్రత్యేకంగా ఉండాలని కోరాగా జిల్లా వ్యవసాయ శాఖ ను ఉస్పహంగా ఉరకలేపిస్తున్న సదురు అధికారి ప్రతి అంశంలో సానుకూలంగా స్పందించి వినతి అంశాల పై కులంకషంగా చర్చించారని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు,మల్లాపూర్ మండల ఉత్తమ యువ రైతు కంది వినోద్ రెడ్డి,మల్లన్న తదితరులు పాల్గొన్నారు.
చేసుకోకుండా మాయమాటలు చెప్పి రైతులతో విత్తన కంపెనీల ఆర్గనైజర్ లు సాగు చేపిస్తు గత కొన్నేళ్లుగా ల రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని ప్రభుత్వ నిబంధనలు అనుసరించని కంపెనీల పై చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేసి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని వ్యవసాయ శాఖ వెంటనే అందుకు పూనుకోవాలని లేని పక్షంలో విత్తనోత్పత్తి సాగు చేపడుతున్నవారు నే కాకా వ్యవసాయ రంగం పూడ్చలేని నష్టాలకు గురి అవుతుందని క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందం ద్వారా పరిశీలిస్తే వాస్తవాలు స్పష్టం అవుతాయని అన్నారు అంతే గాకుండా అభ్యుదయ రైతులను ప్రోస్పహించే విధంగా గతంలో మాదిరిగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ముక్యంగా సబ్సిడీలతో పాటు క్షేత్ర పర్యటనలు పై దృష్టి సారించాలని మరొకటి ఏమనగా ధర్మపురి వ్యవసాయ కార్యలయం అటు మండల ఇటు డివిజన్ కార్యాలయంగా ఉండగా అట్టి కార్యాలయం సవుకార్యల లేమితో పాటు పరిసరాలు అద్వాన్నంగా ఉన్నాయని ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేపించించాల్సిన అవసరం వ్యవసాయ శాఖ పై ఉందని జిల్లా అభ్యుదయ రైతులను ఏక తాటి పైకి తీసుకవచ్చి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి జగిత్యాల జిల్లా వ్యవసాయ రంగంలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు జిల్లా యంత్రాంగం సహకారం ప్రత్యేకంగా ఉండాలని కోరాగా జిల్లా వ్యవసాయ శాఖ ను ఉస్పహంగా ఉరకలేపిస్తున్న సదురు అధికారి ప్రతి అంశంలో సానుకూలంగా స్పందించి వినతి అంశాల పై కులంకషంగా చర్చించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు, మల్లాపూర్ మండల ఉత్తమ యువ రైతు కంది వినోద్ రెడ్డి,మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఉప్పల్, చర్లపల్లి డివిజన్ లో అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన భూగర్భ డ్రైనేజి వ్యవస్థే లక్ష్యం

■ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, మల్లాపూర్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ (ఈస్ట్)లో రూ. 10 లక్షలతో, కె.ఎల్.రెడ్డి నగర్ కాలనీలో 6.5 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్, డిజిఎం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి మూడు రోజులూ దుర్గాదేవికి అంకితం

■ తరువాతి మూడు రోజులూ లక్ష్మికి అంకితం
■ అలాగే ఆఖరి మూడు రోజులూ సరస్వతికి అంకితం




**జయభేరి, ఘట్కేసర్ :**

దేవి నవరాత్రులు పురస్కరించుకొని ఘట్కేసర్ మున్సిపల్ పరిధి గోల్డెన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. దుర్గ, లక్ష్మి, సరస్వతులు స్త్రీత్వానికి మూడు పార్శ్వాలు. ఇవి వరుసగా భూమి, సూర్యుడు, మరియు చంద్రుడు లేదా తమస్సు (జడత్వం), రజస్సు (క్రియాశీలత, ఉద్రేకము), సత్త్వము(శ్రేష్ఠం, జ్ఞానం, స్వచ్ఛత) లకు ప్రతీకలుగా ఉంటాయి. శక్తిశౌర్యాలను కాక్షించే వారు, భూమాత వంటి స్త్రీత్వ స్వరూపాలను అంటే దుర్గ లేదా కాళి వంటి వాటిని ఆరాధించాలి. ఐశ్వర్యం, భోగం లేదా ధనకనకవస్తు వాహనాదులను కోరుకునేవారు లక్ష్మి లేదా సూర్యుడిని ఆరాధిస్తారు. జ్ఞానం, ముక్తి లేదా నశ్వర శరీరానికి ఉండే పరిమితులను అధిగమించాలని ఆశించే వారు సరస్వతి లేదా చంద్రుడిని ఆరాధించాలి. తొమ్మిది రోజుల నవరాత్రి ఈ ప్రాథమిక గుణాలను అనుసరించి వర్గీకరించబడింది. అందులో మొదటి మూడు రోజులూ దుర్గాదేవికి అంకితం, తరువాతి మూడు రోజులూ లక్ష్మికి అంకితం, అలాగే ఆఖరి మూడు రోజులూ సరస్వతికి అంకితం. పదవ రోజైన విజయదశమి, జీవితంలోని ఈ మూడు అంశాలపై పరిపూర్ణమైన విజయాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, గోల్డెన్ యువజన సంఘం సభ్యులు రామాంజి, నరేష్, కరుణాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు వెయిటేజ్

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్25:**

ఆర్టీసీలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు డ్రైవర్లు,శ్రామిక్, ఇతర క్యాటగిరిలా వారిగా ఉద్యోగులు ఉన్నాయి. ఇందులో ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు, ఔట్సోర్సింగ్ డ్రైవర్లకు 30% వెయిటేజ్ ఇవ్వాలని ఏఐటీయూసీ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన తర్వాత ఏఐటీయూసి అధ్యక్షుడు టి.దివాకర్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ఆర్టీసీ సంస్థకు లాభాలు రావడంలోనూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధి చెందడంలోనూ ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇతర డిపార్ట్మెంట్లో నియామకాలు చేపట్టేటప్పుడు వేయిటేజ్ మార్కులు ఇస్తారని, అలాగే ఆర్టీసీలో కూడా 30% మార్కుల నుంచి మొదటి ప్రాధాన్యత వీరికే ఇవ్వాలన్నారు. చాలిచాలని జీతాలతో పనిచేస్తున్న హైర్ బస్ డ్రైవర్లకు మొదటి ప్రాధాన్యత కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని, లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి ఉపేందర్, ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్స్ యూనియన్ ఆసిఫాబాద్(AITUC)డిపో అధ్యక్షుడు మాధుసూధన్, ఉపాధ్యక్షుడు భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.




## దసరా స్పెషల్ లక్కీ డ్రా

**జయభేరి, దేవరకొండ :**

ఆర్టీసీ సంస్థ ప్రయాణికుల కోసం దసరా పండుగ సందర్భంగా వినూత్న కార్యక్రమం చేపట్టిందని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు గురువారం ఓ ప్రకటనలో తెలియజేసినారు. ఈనెల 27 నుంచి అక్టోబర్ 6వ తేది వరకు సెమీ డీలక్స్, డీలక్స్,మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, నాన్ ఏసీ, మరియు అన్ని రకాల ఏసీ బస్సుల్లో ప్రయాణించి తమ టికెట్ వెనకాల పేరు ఫోన్ నెంబర్ అడ్రస్ రాసి ఆయా బస్ స్టేషన్ లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాక్సులలో వేయాల్సి ఉంటుందని తెలిపారు. నల్గొండ ఆర్టీసీ రీజియన్ పరిధిలో ముగ్గురు ప్రయాణికులను అక్టోబర్ 8న సాయంత్రం 4 గంటలకు జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో "లక్కీ డ్రా" ద్వారా ఎంపిక చేసి విజేతలుగా ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేల చొప్పున ముగ్గురు విజేతలకు నగదు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు



**జయభేరి, దేవరకొండ :**

శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో 4వ రోజు తేదీ గురువారం రోజున ఉదయం 10 గంటలకు శ్రీ కాత్యాయనీ మాత అమ్మవారికి ప్రత్యేకంగా వేదమంత్రాలతో పంచామృతాభిషేకం సహస్రనామ కుంకుమార్చన పూజలు మరియు ప్రత్యేకంగా హరిద్రాభిషేకంలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అనంతరం తీర్థప్రసాదాలు, మహా ప్రసాదం స్వీకరించి శ్రీ కాత్యాయనీ మాత అమ్మవారి దివ్య మంగళ ఆశీస్సులకు పాత్రులైనారు.

## విద్యార్థిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**జయభేరి, కొండమల్లేపల్లి :**

మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో అర్హత సాధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్నాటి రవికుమార్ కూతురు కర్నాటి తస్యశ్రీ నీ దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. అనంతరం తస్యశ్రీ ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నత విద్యలో రాణించాలని ఆయన కోరారు. విద్యార్థులకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ వడత్య బాలు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీయుల ప్రభంజనం




**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల రెండవ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ లైన R.శిరీష,, E. శిరీష, A. మౌనిక, K. పూజిత, D. భవాని, A. షర్మిల, గీత, వెన్నెల, శైలజ నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఈనెల 23వ తేదీన నిర్వహించిన ఇంటర్ కొలీజియట్ టోర్నమెంట్ వాలీబాల్ పోటీలలో ద్వితీయ బహుమతిని సాధించారని కళాశాల ప్రిన్సిపల్ Dr. M. హరి ప్రియ, P. D. మహేశ్వరిలు తెలియజేశారు.

## పరకాల బ్లాక్ కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షులుగా పల్లె రామస్వామి



**జయభేరి, పరకాల, సెప్టెంబర్ 25:**

నడికూడా మండలం ధర్మారం గ్రామస్తుడి నైనా నన్ను పరకాల బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షునిగా నియమించినారు. నా నియమకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి హనుమకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఐదు జిల్లాల కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి కి హనుమకొండ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిగా నిబద్ధతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

# సిసి రోడ్లు పనులు ప్రారంభించిన మెదక్ ఎంపీ

- అనంతరం స్థానిక నేత ఇంటి వద్ద ప్రెస్మీట్లో మాట్లాడుతున్న ఎంపీ

**జయభేరి, వర్గల్, సెప్టెంబర్ 25 :**



స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధిని చూపాలని, ప్రజల మేలు కోసం కమీషన్లకు ఆశపడకుండా మంచి పనులు,నాణ్యతతో కూడిన పనులను చేయండని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా వర్గల్ గిరి శ్రీ విద్యా సరస్వతీ అమ్మవారిని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 10 లక్షల రూపాయలు ఎంపీ తన సొంత నిధులతో సీసీ రోడ్లకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం స్థానిక నేత ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆరెస్, 20 నెలల కాంగ్రెస్ లు మీడియా ముందుకు స్పేస్ కోసం వచ్చి మాట్లాడుతున్నారని ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు.బిఆరెస్, కాంగ్రెస్ లు ఒక నాణెంకు బొమ్మ బొరుసులేనన్నారు.ఏ గ్రామంలో రోడ్లు సరిగ్గా లేవుని నెల రోజులు వర్షాలు పడితే రాష్ట్రంలో రోడ్లన్నీ కొట్టుకుపోయాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే మేమైన 14,15 ఫైనాన్స్ నిధులను అందిస్తాం అనుకున్నాం సర్పంచులు గ్రామాల్లో పనులు చేస్తారని అనుకున్నామని,20 నెలల నుండి మీనమేషాలు లెక్క పెడుతుందనీ స్థానిక ఎన్నికలు పెట్టడం లేదన్నారు. పంచాయతీ ఎన్నికల సమరం మొదలైతే ప్రజలు గ్రామాల్లోని రోడ్లను చూసి బేరాజు చేసి పనిచేసే పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు.మేము వేసిన జాతీయ రహదారులు, గ్రామాల్లోని రోడ్లు రెండు బ్లాక్ టాప్ రోడ్లే కానీ జాతీయ రహదారులు బాగున్నాయిని చెప్పారు .గ్రామాల్లోని ఒక రోడ్డు సరిగ్గా లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్,మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎల్లు రాంరెడ్డి ,మాజీ అధ్యక్షుడు బాల్రెడ్డి, మరియు బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ధర్నా చౌక్‌లో జూనియర్ న్యాయవాదుల ఆందోళన

- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సంఘీభావం

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 25:**




తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ (TJAA) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద న్యాయవాదులు భారీ స్థాయిలో ఆందోళన చేపట్టారు. అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ జక్కుల వంశీ కృష్ణ నాయకత్వంలో జరిగిన ఈ ఆందోళనలో వందలాది మంది న్యాయవాదులు పాల్గొన్నారు. అడ్వకేట్ మిర్ కుర్రం అలీ, అడ్వకేట్ వాస్స మధు సుహాన్ తదితరులు హాజరయ్యారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఈ ఆందోళనకు సంఘీభావం తెలిపారు.




**న్యాయవాదుల ప్రధాన డిమాండ్లు:**

అడ్వకేట్ల కాలనీ ఏర్పాటు, అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టం అమలు, జూనియర్ న్యాయవాదులకు స్టైపెండ్ కల్పన, తల్లిదండ్రులను ఆరోగ్య కార్డు పథకంలో చేర్చడం, సీఆర్పీసీ 41A సెక్షన్ సవరణ, భీమా పరిమితి రూ. 2 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంపు, న్యాయవాదుల సంక్షేమం, భద్రత, గౌరవం కోసం ఈ డిమాండ్లు అత్యంత అవసరమని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వీటిపై సానుకూలంగా స్పందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని TJAA నాయకత్వం ప్రకటించింది.



## భద్రాచలం ఎమ్మెల్యే సోయం బాబురావును కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

- గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పవర్

**జయభేరి, కొండమల్లేపల్లి :**

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ గిరిజన సమాజంలో తీవ్ర ఆగ్రహం రేపింది. గిరిజన సంఘాలు ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ వెంటనే ఈ ఇద్దరు నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశాయి. నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మోహన్ పవర్ మాట్లాడుతూ.. "లంబాడీలు ఎస్టీ జాబితాలో చేరడం 1976లో పార్లమెంటు చట్టం ద్వారా జరిగింది. స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆ చట్టాన్ని ప్రవేశపెట్టి, రాష్ట్రపతి ఆమోదంతోనే లంబాడీలను రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చారు. ఇది శాశ్వత నిర్ణయం. దీన్ని మార్చే అధికారం ఎవరికీ లేదు. అయినా కొంతమంది రాజకీయ స్వార్థపరులు తెగల మధ్య చిచ్చు పెడుతూ, గిరిజనుల ఐక్యతను ధ్వంసం చేయాలని చూస్తున్నారు. తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి గిరిజన సమాజంలో కలహాలు రేపుతున్నారు. ఇది గిరిజన హక్కులపై నేరుగా దాడి చేసినట్లే" అని మోహన్ పవర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆయన హెచ్చరిస్తూ - "కాంగ్రెస్ పార్టీ నిజంగా గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉంటే వెంటనే ఈ ఇద్దరినీ సస్పెండ్ చేయాలి. లేకపోతే లంబాడీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెబుతారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, ర్యాలీలు, ఆందోళనలు చేపట్టి ఈ కుట్రను ఎదుర్కొంటాం. అవసరమైతే న్యాయపోరాటం కూడా చేస్తాం" అన్నారు. గిరిజన సంఘాలు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేస్తూ, ప్రత్యేక తీర్మానాలు ఆమోదించేందుకు సిద్ధమవుతున్నాయి. లంబాడీల ఎస్టీ హక్కులు ఏవిధంగానూ దెబ్బతిననివ్వమని స్పష్టం చేస్తున్నాయి. "లంబాడీలు ఈ రాష్ట్ర గిరిజన సమాజంలో విడదీయరాని భాగం. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఎవరూ లాక్కోలేరు. గిరిజన సమాజాన్ని విభజించే ప్రయత్నాలు తిప్పికొడతాం" అని మోహన్ పవర్ ఘాటుగా హెచ్చరించారు.

# నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**



భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలో భాగంగా దేవరకొండ పట్టణంలో టిటిడి కళ్యాణమండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ తూటుపల్లి రవికుమార్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు తదుపరి దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ తూటుపల్లి రవికుమార్ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఏకాత్మ మానవవాదం ప్రవచించి..

సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికే ప్రభుత్వ పథకాల్లో తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ విధానాన్ని రూపొందించి.. ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి కి పటిష్ట పునాదులు వేసిన.. శ్రీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ , కర్నాటి సురేష్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎరిగి శెట్టి అనిత , బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ , నక్క వెంకటేష్ యాదవ్, చెనమోని రాములు,అసెంబ్లీ కన్వీనర్ At, కృష్ణ దేవరకొండ మున్సిపల్ అధ్యక్షులు వస్కుల సుధాకర్ మండల అధ్యక్షులు వినోద్ చారి,సింకారు సైదా, పల్లా సురేందర్ రెడ్డి,రాము నాయక్, భూషరాజు భరత్, వలసాని రామలింగం, నాగిళ్ళ ఆంజనేయులు, గుండాల అంజయ్య, పబ్బు సైదులు,నేతళ్ళ వెంకటేష్, జల్దా గీతా రాణి,చండీశ్వర్, గంజి హరి, జల్దా భాస్కర్,రెడ్డి శంకర్,తిరుపతి గౌడ్, ఎర్ర బిక్షపతి,బిక్కు, సముద్రాల సహదేవ్, నాగేంద్ర, సుమన్,కాసుల శంకరయ్య, సైదులు, ఉదయ్, హరి, తదితరులు పాల్గొన్నారు.

# 2025-2028 ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఎన్నికల నిర్వహణ




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ డివిజన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘంనకు 20252028 మూడు సంవత్సరాల కాలమునకు ఎన్నికలు జిల్లా అధ్యక్షులు G. వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్ల శ్రీశైలం, ఆంజనేయులు ల ఆధ్వర్యములో తేది నేడు ఉదయం 10.30నిలకు నిర్వహించబడును కావున సభ్యులందరు సకాలమునకు మన సంఘ సేవాసదనమునకు వచ్చి ఎన్నికలలో పాలుగోనగలరని జరిగిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి తెలియజేసినారు. కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు, సభ్యులు అధిక సంఖ్యలో పాలుగోని ఎన్నికలను విజయవంతం చేయగలరని కోశాధికారి కోరినారు.ఈ సమావేశంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,శ్రీమతి పడమటి శాంత కుమారి ,కార్యనిర్వాహక కార్యదర్శులు మహమ్మద్ యూసుఫ్ షరీఫ్,శ్రీమతి గంధం వసంత, ప్రచారకార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, ఆడిటర్ వనం బుచ్చయ్య, కాశమోని చెన్నయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చాలి



**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 25:**

అసలే వర్షాకాలం,ఆపై ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. దీనికి తోడు రోడ్డుపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం వద్ద ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది. ఈ రహదారి గుండానే మహబూబాబాద్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు నిత్యం బస్సులు,వివిధ వాహనాలు నడుస్తుండడం గమనార్హం. ఈ గుంతల మూలంగా ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.తక్షణమే సంబంధిత అధికారులు ప్రధాన రహదారి పై ఉన్న గుంతలు పూడ్చాలని ప్రజలు, ప్రజా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

# తెలంగాణ సీడ్ బోల్ ఆఫ్ ఇండియాగా ఎదగాలి

- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- హైదరాబాద్ సీడ్ కాన్‌క్లేవ్‌లో మంత్రి ఆవిష్కరణలు, ఎగుమతులు
- రైతుల ఆదాయాన్ని ప్రస్తావిస్తూ సీడ్ కంపెనీలు దేశ నిర్మాతలు




**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 25:**

తెలంగాణ "సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా"గా కొనసాగాలంటే పరిశోధనను బలోపేతం చేసి, ఎగుమతులను విస్తరించి, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్‌లోని హోటల్ దస్పల్లా లో సీడ్స్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ సీడ్ కాన్‌క్లేవ్ 2025లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, సీడ్ కంపెనీలు "దేశ నిర్మాతలు" అని వారికి రాష్ట్ర ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కాన్‌క్లేవ్‌లో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కె. సత్యనారాయణ తదితరులు కూడా పాల్గొన్నారు.వ్యవసాయంలో నాణ్యమైన విత్తనం అత్యంత ముఖ్యమైన ఇన్‌పుట్ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. "విత్తనం దిగుబడిని నిర్ణయిస్తుందని, ఎరువులు మరియు నీటి పారుదల సామర్థ్యాన్ని పెంచుతుందని, మొత్తం వ్యవసాయంలో విత్తనాలు చాలా ముఖ్యమని వీటి వల్లనే అధిక దిగుబడి రకాలు రైతుల ఆదాయాన్ని నిలబెట్టడానికి కీలకం," అని అన్నారు.వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన ప్రశంసిస్తూ, రోజూ వ్యవసాయం చేసే రాజకీయ నాయకుడిగా ఆయన ప్రత్యేకమైన వ్యక్తి అని అభివర్ణించారు. "రైతుల కష్టాలను ఆయన బాగా అర్థం చేసుకుంటారని అన్నారు, ఆయన నాయకత్వంలో డిసెంబర్ 2023 నుండి ప్రతి ఖరీఫ్, రబీ సీజన్‌లో తెలంగాణ రికార్డు స్థాయి ఉత్పత్తి సాధించింది," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ దేశంలో నంబర్ వన్ వరి ఉత్పత్తి రాష్ట్రంగా అవతరించిందని కూడా అన్నారు.సీడ్ కంపెనీలు పరిశోధన, అభివృద్ధిపై మరింత దృష్టి సారించాలని, ముఖ్యంగా అధిక దిగుబడి ఇచ్చే కొత్త వరి రకాలను అభివృద్ధి చేయాలని పిలుపు నిచ్చారు. "అన్ని పంటలలోనూ ఆవిష్కరణలు జరగాలి. అదే రైతుల ఆదాయాన్ని పెంచే మార్గం," అని అన్నారు.తెలంగాణ సీడ్ పరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో విస్తరిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

ఫిలిప్పీన్స్‌కు ఇప్పటికే విత్తనాలు, బియ్యం ఎగుమతి చేస్తున్నామని ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, బుర్కినా ఫాసో, ఇతర ఆఫ్రికన్ దేశాలకు కూడా ఎగుమతుల ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. "విత్తనాల ఎగుమతికి గొప్ప అవకాశాలు ఉన్నాయి. మన సాఫ్ట్‌వేర్ పరిశ్రమ తెలంగాణ పేరు ప్రపంచానికి చేర్చినట్లే, మన సీడ్ పరిశ్రమ కూడా సరిహద్దులు దాటి రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిపెట్టగలదు," అని అన్నారు. సీడ్ తయారీ కంపెనీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు.గతంలో వ్యవసాయ విశ్వ విద్యాలయాలు మాత్రమే మెరుగైన రకాల విత్తనాలకు మూలమని గుర్తు చేశారు. డిమాండ్ పెరిగిన తరువాత ప్రైవేట్ సీడ్ కంపెనీలు స్థాపించబడి, పరిశోధన, హైబ్రిడ్ అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టడం మొదలుపెట్టాయి. వీటి ప్రయోజనాలను ప్రతినిధ్యం వహిస్తూ, ప్రభుత్వంతో సమన్వయం కల్పించేందుకు 1995లో హైదరాబాద్‌లో సీడ్స్‌మెన్ అసోసియేషన్ నమోదు చేయబడింది. చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ సంఘం ప్రస్తుతం 505 మంది సభ్యులతో ఉంది. ఇందులో సీడ్ కంపెనీలు, అసోసియేట్ సభ్యులు, గౌరవ సభ్యులు ఉన్నారు. రెండేళ్ల పదవీ కాలానికి ఎన్నికయ్యే ఎగ్జిక్యూటివ్ కమిటీ విధాన మార్గ దర్శకత్వం వహిస్తుంది, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తుంది. సభ్య సంస్థలు ప్రతి సంవత్సరం రూ.90 లక్షల నుండి రూ.1 కోటి వరకు వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు బ్రీడర్ సీడ్ సరఫరా కోసం చెల్లిస్తాయి. దీని ద్వారా పత్తి, మొక్కజొన్న, వరి, పొద్దు తిరుగుడు, కూర గాయలలో వాణిజ్య హైబ్రిడ్ల ఉత్పత్తి సాధ్యమవుతోంది.ఈ సంఘం నోడల్ ఏజెన్సీగా కూడా పనిచేస్తుంది. బ్రీడర్ సీడ్ సరఫరా, నియంత్రణ నిబంధనల అనుసరణ, క్రమానుగత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాలు, విత్తన ధృవీకరణ సంస్థ, నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో (NSAI) సమన్వయం కల్పించడం వీటి భాగంగా జరుగుతాయి.

ఈ ప్రయత్నాలు తెలంగాణను విత్తన ఉత్పత్తి, సరఫరాలో అగ్రగామిగా నిలబెట్టాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సీడ్స్‌మెన్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఈ హైదరాబాద్ సీడ్ కాన్‌క్లేవ్ 2025 నిర్వహించబడింది. సీడ్ కంపెనీలు, పరిశోధనా సంస్థలు, రైతు ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఎన్.వి. రామకృష్ణతో పాటు ఇతర నాయకులు కూడా హాజరయ్యారు.సంఘం పట్ల ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఉత్తమ్ కుమార్ రెడ్డి కంపెనీలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో తమ పాత్రను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. "మంత్రి అయిన నేను, తెలంగాణ పౌరుడినైన నేను, మిమ్మల్ని దేశ నిర్మాతలుగా చూస్తున్నాను. మీ కృషితో రైతులు అభివృద్ధి చెందుతారు, రాష్ట్రం పేరు మరింత ప్రకాశిస్తుంది," అని అన్నారు.



## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 25:**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాల్లో స్వచ్ఛత హి సేవా 2025 లో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .స్వచ్ ఉత్సవం, ఏక్ దిన్, ఏక్ గంట ,ఏక్ సాత్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని రామాలయం వీధులన్నీ శ్రమదానం చేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శైలజ, గ్రామ మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 25:**

పండిత్ దీన్ దయాల్ ఆశయ సాధనకు కృషి చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో ఏకాత్మ మానవ వాదం అనే మూల సిద్ధాంతంతో జనసంఘ పార్టీని స్థాపించి ప్రజాస్వామ్య జాతిని జాగృతం చేసిన మహోన్నత నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, సేవా పక్షం మండల కన్వీనర్ మాలోత్ రమేష్‌నాయక్, కందుకూరి చిన్న చలమయ్య, డొంకని రాజు గౌడ్, మేకల పాండు యాదవ్, ఆకుల భాస్కర్ పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ కు ఓల్డ్ ఏజ్ కిడ్స్ అందజేత




**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 25:**

తుర్కపల్లి మండల పరిధిలో ఉన్న పేదవారైన సీనియర్ సిటిజన్ కు ఓల్డ్ ఏజ్ కిడ్స్ ను ఎస్సై తక్యుద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ అనుసంధాన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రాచకొండ సిపి ఆదేశాల మేరకు గోల్డెన్ కేర్ అనే కార్యక్రమంలో భాగంగా గురువారం కేర్ ఫర్ తోస్ ఊ కేర్డ్ అస్ అనే టాగ్ లైన్ ద్వారా కిడ్స్ ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాత్యాయనీ దేవిగా భక్తులకు దర్శనం



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 25:**

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ దుర్గాభవాని సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గా మాత అమ్మవారు నాలుగవ రోజు కాత్యాయనీ దేవి అలంకారంలో అమ్మ వారికి భక్తులు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ రాళ్ల బండి లంకేశ్వర చార్యుల వేద మంత్రోచనాలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భూశెట్టి అశోక్ భాగ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారికి బెల్లం అన్నం నైవేద్యంగా సమర్పించారు. అమ్మవారికి తొమ్మిది రోజులపాటు నైవేద్యాలను గ్రామ మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భవాని మాత మాల వేసుకున్న స్వాములు దిలీప్ కుమార్ భవాని, బాల నరసింహ భవాని, బన్నీ భవాని, సాయి భవాని, శశి కుమార్ భవాని, శ్రవణ్ కుమార్ భవాని, మహా లక్ష్మి మాత, వైష్ణవి మాత, ధరణి మాత, భావన మాత ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జయభేరి, పరకాల, సెప్టెంబర్ 25:**

గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవసరమైన అన్ని సౌకర్యాలను సమయానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఉత్సవం కావున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.



## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 25:**

సంస్కృతి, సాంప్రదాయాలు మన సమాజానికి పునాది వంటివని వాటిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.గురుకుల ఆర్ట్ టీచర్ పుస్తక రచన చేసినందుకు గాను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ భూక్య వినోద్ కుమార్ ను ఆయన గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి,కళలు,భాష, ఆహారపు అలవాట్లు,ఆచార వ్యవహారాలను అందించడానికి మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి అన్నారు. చరిత్రకారులు అందించిన భారతీయ కళలను,పాఠ్యపుస్తకాలను మరింత అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళంపల్లి హుస్సేన్, రాష్ట్ర ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ జాయింట్ సెక్రెటరీ కందికొండ గిరిజారాణి, రాష్ట్ర ఎడ్యుకేషనల్ జనరల్ సెక్రెటరీ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**జయభేరి, బయ్యారం, సెప్టెంబర్ 25:**

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులు ఎంపీ, ఎమ్మెల్యేల ద్వారా సీఎం సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకోవాలని బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు.గురువారం బయ్యారం మండల కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఐదుగురు లబ్ధిదారులకు రు. 1,36000 (ఒక లక్ష 36 వేల రూపాయలు) చెక్కులను ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్,జూలకంటి సీతారాం రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి,రాసమల్ల నాగేశ్వరరావు, బానోత్ సుధాకర్, చంద్రారెడ్డి, భీముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా ఓజి మూవీ రికార్డు బద్దలు కొట్టడం ఖాయం

- జనసేనని యాక్షన్, స్టైల్‌కు అంతా ఫిదా
- బాక్సాఫీస్ ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ ఈజ్ బ్యాక్
- అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు, షాద్ నగర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్
- షాద్ నగర్ లో రాజు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ఓజీ మూవీ సెలబ్రేషన్స్, అంబారణంటిన సంబరాలు
- పాల్గొన్న జనసేన పార్టీ నాయకుడు ఆశ్రఫ్, అభిమానులు, జనసేన నాయకులు




**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 25 :**

ప్రపంచవ్యాప్తంగా ఓజి మూవీ రికార్డు బద్దలు కొట్టడం ఖాయమని జనసేనని యాక్షన్, స్టైల్‌కు అంతా ఫిదా అయిపోయారని బాక్సాఫీస్ ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ ఈజ్ బ్యాక్ అని అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు, షాద్ నగర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్ అన్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజీ సినిమా విడుదలై పాజిటివ్ టాక్ తో దూసుకుపోతుండడంతో థియేటర్ల దగ్గర సందడి వాతావరణం నెలకొంది. అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు, షాద్ నగర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని స్థానిక రామకృష్ణ థియేటర్ లో ఓజీ మూవీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆశ్రఫ్ తో పాటు అభిమానులు, జనసేన నాయకులు పాల్గొని హంగామా చేశారు. పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం క్రాకర్స్ పేలుస్తూ బ్యాండ్ బజాలతో డాన్సులు చేస్తూ ఓజి ఓజి అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ బిగ్ స్క్రీన్ మీద పవన్ కల్యాణ్ ని ఎలా చూడాలనుకున్నామో అలా చూపించారని ఆనందం వ్యక్తం చేశారు. ఓజి మూవీ అంచనాలకు మించి బ్లాక్ బాస్టర్ హిట్టుతో దూసుకుపోతుందని అన్నారు. మెగా అభిమానులకు దసరా పండుగ వారం రోజులు ముందు నుంచి స్టార్ట్ అయిందని ప్రపంచవ్యాప్తంగా ఓజి మూవీ రికార్డు బద్దలు కొట్టడం ఖాయమని దిమా వ్యక్తం చేశారు. ఓజి మూవీ టీమ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# యువత వ్యాపారంలో రాణించాలి

- నాణ్యత ప్రమాణాలు పాటించినప్పుడే వ్యాపారం అభివృద్ధి సాధ్యం
- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- చాయ్ దునియా టీ టైం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నవీన్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 25 :**

యువత స్వయం ఉపాధితో వ్యాపారంలో రాణించాలి. వ్యాపారంలో నాన్నతో ప్రమాణాలు పాటించినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. యువత వారి అభిరుచులకు తగిన సరైన వ్యాపారాన్ని ఎంచుకుంటే విజయం వారి సొంతమవుతుందని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని కిషన్ నగర్ రోడ్డులో నూతనంగా రాజు నాయక్ ఏర్పాటు చేసిన చాయ్ దునియా టీ టైం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిషన్ నగర్ మాజీ సర్పంచ్ లు శంకర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, హాజిపల్లి మాజీ సర్పంచ్ మచ్చేందర్, మాజీ ఎంపిటిసి శివరాజ్ యాదవ్, మాజీ ఎంపిటిసి కట్ట వెంకటేష్ గౌడ్, బీ ఆర్ ఎస్ నాయకులు ఎల్లికట్టు శేరి శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, తాండ రవి, సింగారం నరేందర్,శ్రీనివాస్ రెడ్డి,రాజు, ఆంజనేయులు, విట్యాలపాండు,రవి తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగిద్దాం

- బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 25 :**

షాద్ నగర్ పట్టణంలోని బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు లష్కర్ నాయక్ ఆధ్వర్యంలో జన్ సంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై దీన్ దయాళ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ; పండిత్ దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిద్దాం ఆయన అడుగు జాడల్లో నడుద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, మిద్దె గణేష్, అనిల్ కుమార్ గౌడ్, రంగన్న గౌడ్, కుడుముల బాల్ రాజ్, రాజు నాయక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బై ఎలక్షన్స్ లేనట్టే..

✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 25:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక క్లారిటీ ఇచ్చేశారు. భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం అనేది జరగనేలేదని.. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు పరిగణించడానికి లేదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చెబుతున్నారు. అయినా సరే.. స్పీకరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉన్నదని రేవంత్ అంటున్నారు. ఒకసారి రేవంత్ రెడ్డి.. 'కండువాలు కప్పడం పార్టీ మారినట్టు కాదు' అనే మాటలద్వారా సంకేతాలు స్పష్టంగా ఇచ్చిన తర్వాత.. ఆయన పార్టీకే చెందిన స్పీకరు భిన్నమైన నిర్ణయం తీసుకుంటారని అనుకోవడం భ్రమ.భారత రాష్ట్ర సమితి నాయకులు చెబుతున్నది ఒక్కటే. 'వారు పార్టీ మారారు' అనే సంగతి అందరికీ తెలుసు.. కండువాలు కప్పడం కూడా పార్టీ మారడం కాదు అంటే జనం నవ్వుతున్నారు అని వాళ్లు వాదిస్తున్నారు. వాళ్లు పార్టీ మారడం నిజమే కావచ్చు, తాము పార్టీ మారలేదని రేవంత్ రెడ్డి కప్పినవి కాంగ్రెస్ కండువాలు కాదు జాతీయ జెండా రంగు లున్న కండువాలు అని వారు స్పీకరుకు వివరణ ఇచ్చినందువలన ప్రజలు నవ్వడం కూడా నిజమే కావచ్చు.. అంతమాత్రాన సాంకేతికంగా వారి మీద అనర్హత వేయడం సాధ్యం కాదు. ప్రజలు నవ్వడం అనేదే గనుక ప్రామాణికం అయితే, ఇదే ప్రజలు కేసీఆర్ పరిపాలన మొదలైన నాటి నుంచి నవ్వడం అలవాటు చేసుకుని బతుకుతున్నారు.కల్వకుంట్ల చంద్రశేఖర రావు అప్పట్లో అటు తెలుగుదేశంలోనూ ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ ఎమ్మెల్యే లందరినీ ఖాళీ చేయించడమే తన జీవిత ధ్యేయం అన్నట్లుగా విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఒక పార్టీ తరపున గెలిచి తర్వాత గులాబీ దళంలో చేరిన వారు మంత్రి పదవులు కూడా పుచ్చుకుని అగ్ర నాయకులయ్యారు. తెలంగాణ ప్రజలకు ఇలాంటి అనైతిక రాజకీయాలను చూసి నవ్వే అలవాటు ఉంటే గనుక, వారు అప్పట్లోనే పగలబడినవి ఉండాలి. అప్పట్లో ఎంత మాత్రం నవ్వుకున్నారో మనకి తెలియదు. ఇప్పుడు జగదీశ్ రెడ్డి తదితర బిఆర్ఎస్ నాయకులు ఆశపడినంత మాత్రాన మళ్ళీ నవ్వుతారని గ్యారెంటీ కూడా లేదుసాంకేతికంగా గమనిస్తే బిఆర్ఎస్ తరపున గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఎంపీ ఎన్నికలలో కూడా పోటీ చేసిన దానం నాగేందర్ కు తప్ప మరెవ్వరికీ కూడా అనర్హత వేటుపడే భయం లేదు అని అనుకోవచ్చు. రాబోయే మూడేళ్ల పాటు కూడా ఎమ్మెల్యేలు ఫిరాయించారు అని నిందలు వేసుకుంటూ గడపడమే తప్ప భారత రాష్ట్ర సమితి చేయగలిగింది మరి ఏమీ లేదు అని కూడా విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.




**దానం తప్ప మిగిలిన వారు సేఫేనా**

నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత.. ఆ ఎమ్మెల్యేలకు స్పీకరు నోటీసులు ఇచ్చి విచారించి, వివరణలు తీసుకోవడం జరిగింది. తాము పార్టీ మారలేదని, సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రిని కలిసినప్పుడు.. ఆయన జాతీయజెండా రంగులను పోలిన కండువాను మాత్రమే కప్పారని వారు వివరణ ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ భారాస వాళ్లు కూడా తమ వాదనలు, తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో మళ్లీ కంప్లయింటు చేశారు. కానీ.. స్పీకరు తన విచక్షణాధికారాన్ని బట్టి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంది. అయితే.. దానం నాగేందర్ కు మినహా మిగిలిన ఎమ్మెల్యేలకు పదవులకు పెద్ద ప్రమాదం ఉండకపోవచ్చునని పలువురు అంచనా వేస్తున్నారు.ఎమ్మెల్యేలు కాంగ్రెసు పార్టీ వారిగా మారిపోయి ఉండవచ్చు. కానీ.. క్రియాశీల సభ్యత్వం వంటి ఆధారం వచ్చిన తర్వాత తప్ప.. వారిని కార్నర్ చేయడం సాధ్యం కాదు. దానం నాగేందర్.. పార్టీ మారిన తర్వాత.. కాంగ్రెసు టిక్కెటుపై సికింద్రాబాద్ ఎంపీగా కూడా పోటీచేశారు గనుక.. ఆయన గురించి ప్రత్యేకంగా సాక్ష్యాలు ఆధారాలు ఇక అనవసరం.

కానీ.. మిగిలిన వారు చెప్పిన బుకాయింపు వాదనలకు మన్నన దక్కితే వారికి ఇబ్బంది లేదు.రేవంత్ కప్పిన మూడురంగుల కండువా ఫోటోలను, రాహుల్ ను కలిసిన ఫోటోలను భారాస నేతలు సాక్ష్యాలుగా సమర్పిస్తున్నారు. కానీ వాటివల్ల వేటు వేయడం సాధ్యం కాదు. వేరే పార్టీ నాయకుడిని ఒక పార్టీ ఎమ్మెల్యే కలవడమే అనర్హతకు కారణం కావాలని వారు కూడా వాదించలేరు. ప్రజలకు ఏం చెబుతారు.. నియోజకవర్గ ప్రజలకు ఏం చెబుతారు? అని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి లాంటి వాళ్లు అడుగుతున్నారు. ఏం చెప్పాలో.. వారు నిర్ణయించుకోగలరు. ఆ పర్యవసానాలను వారు ఫేస్ చేసుకోగలరు. వారి గురించి గులాబీలకు ఆందోళన అనవసరంఇలా కాంగ్రెసు పార్టీలో ఉంటూ.. తాము పార్టీ మారలేదని స్పీకరుకు ఇచ్చిన వివరణలను చూసి ప్రజలు నవ్వుతారు కదా.. అని జగదీష్ రెడ్డి ఎద్దేవా చేస్తున్నారు. ప్రజలకు 'నవ్వేంత' చైతన్యం ఉంటే.. వారి ఫిరాయింపుల మీద భారాస పార్టీ కోర్టులో అనర్హత పిటిషన్లు వేసినప్పటినుంచి నవ్వుతూనే ఉండాలి.ఎందుకంటే.. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక.. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నుంచి విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించి.. ఆ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులను కూడా కట్టబెట్టిన పార్టీ వారిది. అలాంటి వారు.. తమ పార్టీనుంచి కొందరు వెళ్లగానే ప్రజాస్వామ్యం గురించి ఆందోళన చెందడం చూసి ప్రజలు నవ్వుకోవాలి కదా.. అని ప్రజలు భావిస్తున్నారు.

---



## లంబాడీల రిజర్వేషన్ పై కుట్రలను తిప్పికొట్టాలి

✍ జయభేరి, గార్ల, సెప్టెంబర్ 25:

ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కొందరు తమ స్వార్ధ రాజకీయాల కోసం చేస్తున్న కుట్రలను బంజారా బిడ్డలు తిప్పి కొట్టాలని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ పిలుపునిచ్చారు. గురువారం గార్లలో ఆయన మాట్లాడుతూ,లంబాడ జాతి బిడ్డలు ఎక్కడికక్కడ రాజకీయ పార్టీలకు అతీతంగా సంఘటితమై,ఏకతాటిపై వచ్చి రాజ్యాంగ హక్కులను, లంబాడీల రిజర్వేషన్లను పరిరక్షిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి బంజారా బిడ్డ పై ఉందని తెలిపారు.సెప్టెంబర్ 28న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేసి జాతి ఐక్యతను చాటి,రిజర్వేషన్ తొలగించాలనే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే శంకర్



✍ జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 25 :

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యం లభిస్తుందని, ఈ పథకం పేదల పాలిట వరం అని అన్నారు. ప్రతి పేద ప్రజలకు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ అండ్ టీ ఔటేనా...



✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 25:

హైదరాబాద్ మెట్రో రైలుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తరచూ బెదిరింపులకు దిగుతున్న ఎల్ అండ్ టి సంస్థను మెట్రో రైలు కార్పొరేషన్ నుంచి తప్పించాలని భావిస్తున్నారు. ఇప్పటికే మెట్రో రైలు ఎండీగా ప్రారంభం నుంచి పనిచేస్తున్న ఎన్వీఎస్ రెడ్డిని తప్పించి ఆయన స్థానంలో మరొకరిని నియమించడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఎల్ అండ్ టి సంస్థ చేతులో మెట్రో రైలు ఉంటే తాము అనుకున్నట్లుగా నగరంలో విస్తరణ జరగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. అందుకే త్వరలోనే ఎల్ అండ్ టి సంస్థ కు హైదరాబాద్ మెట్రో రైలు బాధ్యతలను తప్పించాలని ఆయన నిర్ణయించినట్లు అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది.2017లో ప్రారంభమైన... హైదరాబాద్ లో మెట్రో రైల్ 2017లో ప్రారంభమైంది. 29.14 కి.మీ. ఫేజ్ 1 నెట్‌వర్క్‌ను ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది. అంటే దాదాపు ఎనిమిదేళ్ల నుంచి ఆ సంస్థ మెట్రో రైలు నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. అయితే తరచూ తమకు నిర్వహణలో నష్టాలు సంభవిస్తున్నాయని తెలిపింది. ఛార్జీలు పెంచుకునేందుకు కూడా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది. అలాగే పార్కింగ్ స్థలాల వద్ద కూడా రుసుము పెంచింది. అయినా సరే ఎల్ అండ్ టి సంస్థ తరచూ నష్టాలు వస్తున్నాయని చెబుతూ తమను బెదిరిస్తుందన్న భావనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ పీపీపీ మోడల్‌లో నిర్మాణం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కొంత వాటా ఉంది. హైదరాబాద్ మెట్రో రైలులో రోజుకు ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నప్పటికి ఏడాదికి ఆరు వందల కోట్ల నష్టం వస్తోందని ఆ సంస్థ చెబుతుంది. తెలంగాణ ప్రభుత్వం ఆ సంస్థ వాటా మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్న ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తుంది. లేదంటే మరొక ప్రముఖ సంస్థకు అప్పగించాన్న యోచనలోనూ ప్రభుత్వం ఉంది. ఎల్ అండ్ టీ ఎదుట ప్రభుత్వం రెండు ఆఫర్స్ పెట్టినట్లు సోషల్ మీడియాలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతోంది. మొదటిది 15,000 కోట్లకు ఎల్ అండ్ టి నుంచి వాటాలను కొనుగోలు చేయడం ఒకటి. ఇందులో 13,000 కోట్ల లోన్ ట్రాన్స్‌ఫర్, .2,000 కోట్ల నగదు చెల్లింపు ఉంటుంది. రెండవది ఎల్ అండ్ టి ప్రైవేట్ గా తన వాటాలు అమ్మేసుకోవడానికి అవకాశం కల్పించడం. ఈ రెండింటిని ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తున్నట్లు సమాచారం. రెండో ప్రతిపాదనకే ఎక్కువ అవకాశాలున్నాయని అంటున్నారు. ఎల్ అండ్ టి సంస్థ ఉంటే విస్తరణ పనులు కూడా ఆలస్యమవుతాయని, తాము అనుకున్న లక్ష్యానికి చేరుకోలేమన్న భావనలో ముఖ్యమంత్రి ఉన్నట్లు అధికార వర్గాల్లో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. మరి చూడాలి ఏం జరుగుతుందో.


## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు

✍ జయభేరి, వికారాబాద్:

వికారాబాద్ జిల్లా దుద్యాల గేట్ వద్ద మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ను పోలీసులు అరెస్ట్ చేసారు. కోడంగల్ పట్టణంలో ముస్లింల కబ్రస్తాన్, దర్గా తొలగింపు పై బీఆర్ఎస్ నేతలు ర్యాలీ నిర్వహించాలనుకున్నారు. దాంతో గురువారం తెల్లవారుజాము నుండే అన్ని మండలాల్లో బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేసారు. ర్యాలీకి బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసారు.

---

# జీర్ణ వ్యవస్థ మెరుగుకు ఎంతో మేలు స్వీట్ కార్న్



- ఆరోగ్యంగా ఉంచుతుంది.. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.
- డయాబెటిస్ ఉన్నవారు స్వీట్ కార్న్‌ను తినవచ్చు

✍ జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 25:

సాధారణ మొక్కజొన్న మనకు కేవలం సీజన్‌లోనే లభిస్తుంది. కానీ స్వీట్ కార్న్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. స్వీట్ కార్న్‌ను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. దీన్ని ఎక్కువగా ఉడకబెట్టి తింటారు. అందులో కాస్త ఉప్పు, కారం చల్లి తింటే వచ్చే మజాయే వేరుగా ఉంటుంది. కొందరు స్వీట్ కార్న్ గింజల్లో కాస్త నెయ్యి కలిపి కూడా తింటారు. ఇది కూడా ఎంతో టేస్టీగా ఉంటుంది. అయితే స్వీట్ కార్న్‌ను తినడం వల్ల మనకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి..? ఇందులో ఏయే పోషకాలు ఉంటాయి..? స్వీట్ కార్న్‌ను రోజూ తింటే ఎంత మొత్తంలో తినాలి..? వంటి సందేహాలు చాలా మందికి వస్తుంటాయి. ఇక వీటిని నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. స్వీట్ కార్న్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..ఎంతో మేలు**

స్వీట్ కార్న్ ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. అంటే దీన్ని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. స్వీట్ కార్న్‌లో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కంటి రెటీనాను సంరక్షిస్తాయి. డిజిటల్ తెరల నుంచి వెలువడే నీలి రంగు కిరణాల బారి నుంచి కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు మెరుగుపడేలా చేస్తాయి. స్వీట్ కార్న్ లో అధికంగా ఉండే ఫైబర్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. స్వీట్ కార్న్‌లోని పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. స్వీట్ కార్న్‌లో ఫెరులిక్ యాసిడ్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి.

**డయాబెటిస్ ఉంటే..?**

స్వీట్ కార్న్ అంటే సహజంగానే చాలా మంది తియ్యగా ఉంటుందని, డయాబెటిస్ ఉన్నవారు తినకూడదని అనుకుంటారు. కానీ ఇందులో నిజం లేదు. ఎందుకంటే డయాబెటిస్ ఉన్నవారు సైతం స్వీట్ కార్న్‌ను తినవచ్చు. ఇందులో ఉండే ఫైబర్ వల్ల ఆహారంలోని పిండి పదార్థాలు త్వరగా గ్లూకోజ్ గా మారకుండా ఉంటాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు సైతం స్వీట్ కార్న్‌ను ఎలాంటి భయం లేకుండా తినవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారు స్వీట్ కార్న్ ను మోతాదులోనే తినాల్సి ఉంటుంది. ఇక ఆరోగ్యవంతులు స్వీట్ కార్న్‌ను రోజుకు ఒక కప్పు మోతాదులో తినవచ్చు. స్వీట్ కార్న్ గింజలను తీసి ఉడకబెట్టి కాస్త ఉప్పు, కారం చల్లి తినవచ్చు. మిరియాల పొడి చల్లి తింటే ఇంకా ఎంతో మేలు జరుగుతుంది. మీరు తినే సలాడ్స్‌లో ఈ గింజలను కలిపి కూడా తినవచ్చు. సూప్‌లలోనూ వేసి తీసుకోవచ్చు.

**పోషకాలు అధికం..**

ఒక మీడియం సైజ్ స్వీట్ కార్న్ దాదాపుగా 90 గ్రాముల గింజలను కలిగి ఉంటుంది. వీటిని పూర్తిగా తింటే 90 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 19 గ్రాములు, ఫైబర్ 2 గ్రాములు, చక్కెరలు 6 గ్రాములు, ప్రోటీన్లు 3 గ్రాములు, కొవ్వులు 1 గ్రాము ఉంటాయి. స్వీట్ కార్న్‌ను తింటే మనకు విటమిన్ సి అధికంగా లభిస్తుంది. ఒక స్వీట్ కార్న్‌ను పూర్తిగా తినడం వల్ల మనకు రోజుకు కావల్సిన విటమిన్ సి లో 7 మిల్లీగ్రాముల వరకు పొందవచ్చు. అలాగే పొటాషియం 243 మిల్లీగ్రాములు లభిస్తుంది. మెగ్నీషియం 33 మిల్లీగ్రాములు, విటమిన్ బి9 కూడా లభిస్తుంది. విటమిన్ బి9 వల్ల గర్భిణీలకు ఎంతో మేలు జరుగుతుంది. శిశువు ఎదుగుదలకు సహాయం చేస్తుంది. ఇలా స్వీట్ కార్న్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

---

## చిత్స్వరూప!


తే.గీ. ప్రణవ జపమును చేయుచు బరగు చుండి
పరగ బ్రహ్మానుభూతితో బ్రతుకు చుండి
అవనిలో నుండి మోక్షమ్ము నంద వచ్చు
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. యోగమునకు మనసు యాగమ్మునకు మంత్ర
మన్ని వేళలందు ననుసరించి
అవనిలోన మోక్ష మందంగ వచ్చుచు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. ఇంద్రియంబు లెప్పుడీదేహమందున
పరుగు దీయు చుండు ఫలము గోరి
మనిషి నైజ మిదియె మనసు చలించగ
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

తే.గీ. యజ్ఞ ఫలములు పొందంగ యజ్ఞ కర్త
అగ్ని హోత్రము నిత్యమ్ము ఆచరించి
శుభము లెన్నియో బాగుగా జూడవచ్చు
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. బ్రహ్మ విద్య యెపుడు బ్రహ్మ జ్ఞానము నిచ్చు
బ్రహ్మ మెరిగి రేని బ్రతుకు లోన
సత్య ధర్మ మొసగు శాంతి సౌభాగ్యముల్
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!



✍ జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734



# వర్షాకాలంలో బట్టల దుర్వాసనతో ఇబ్బందా?

వర్షాకాలంలో దుస్తులు త్వరగా ఆరకపోవడం, వాటి నుంచి దుర్వాసన రావడం చాలా సాధారణం. తేమతో కూడిన వాతావరణం వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. అయితే, కొన్ని సులభమైన చిట్కాలను పాటిస్తే, ఈ దుర్వాసనను సులభంగా దూరం చేసుకోవచ్చు. వర్షాకాలం వచ్చిందంటే చాలు, వాతావరణం చల్లగా, తేమగా మారుతుంది. ఈ సమయంలో దుస్తులు ఆరడానికి చాలా సమయం పడుతుంది.

మూడు, నాలుగు రోజులు గడిచినా బట్టలు తడిగా ఉండిపోవడం, వాటి నుంచి చెడు వాసన రావడం చాలామందికి ఎదురయ్యే సమస్య. ఎంత పెర్ఫ్యూమ్ కొట్టినా ఆ వాసన వదలదు, ఫలితంగా ఆ దుస్తులు ధరించడం కష్టంగా మారుతుంది. అయితే, ఈ సమస్యకు కొన్ని సులభమైన పరిష్కారాలు ఉన్నాయి.

**1. నిమ్మరసంతో దుర్వాసనకు చెక్:**

మీరు దుస్తులు ఉతికేటప్పుడు వాడే సర్ఫ్‌లో (డిటర్జెంట్‌లో) కొద్దిగా నిమ్మరసం కలపడం వల్ల దుర్వాసన రాకుండా ఉంటుంది. నిమ్మరసంలో ఉండే విటమిన్ సి వాసనను తొలగించడమే కాకుండా, దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియాను కూడా చంపుతుంది. ఇది దుస్తులకు సహజమైన సువాసనను అందిస్తుంది.

**2. బేకింగ్ సోడా:**

దుస్తులు ఉతికే డిటర్జెంట్‌లో బేకింగ్ సోడా కలపడం వల్ల కూడా మంచి ప్రయోజనాలు కలుగుతాయి. బేకింగ్ సోడా ఒక అద్భుతమైన వాసన నివారిణి. ఇది దుస్తులలోని చెడు వాసనలను గ్రహించి తొలగిస్తుంది. అలాగే, ఉతికిన తర్వాత దుస్తులకు మంచి సువాసన కోసం కంఫర్ట్ వంటి ఫ్యాబ్రిక్ సాఫ్టెనర్‌లను ఉపయోగించడం వల్ల కూడా మంచి ఫలితాలు ఉంటాయి.

**3. కర్పూరం బిళ్ళతో సువాసన:**

వర్షాకాలంలో దుస్తుల నుంచి దుర్వాసనను పోగొట్టడానికి కర్పూరం బిళ్ళలు కూడా చాలా ఉపయోగపడతాయి. దుస్తులు ఆరిన తర్వాత లేదా వాటిని అలమరాలో భద్రపరిచేటప్పుడు, కొన్ని కర్పూరం బిళ్ళలను దుస్తుల మధ్య ఉంచండి. కర్పూరం సహజంగా సువాసనను వెదజల్లి, దుస్తులకు తాజాగా ఉండేలా చేస్తుంది. ఇది తేమను కూడా కొంతవరకు గ్రహిస్తుంది.

**4. వాషింగ్ మెషిన్, డ్రైయర్ వాడకం:**

ఈ రోజుల్లో చాలామంది వాషింగ్ మెషిన్, డ్రైయర్లను ఉపయోగిస్తున్నారు. ఇవి దుస్తులను త్వరగా ఆరబెట్టడంలో సహాయపడతాయి. అయితే, కొన్నిసార్లు డ్రైయర్ వాడినా కూడా తేమ వల్ల దుర్వాసన రావొచ్చు. పైన చెప్పిన చిట్కాలు వాషింగ్ మెషిన్‌లో ఉతికిన దుస్తులకు కూడా వర్తిస్తాయి. డ్రైయర్‌లో ఆరబెట్టిన తర్వాత కూడా తేలికపాటి దుర్వాసన అనిపిస్తే, ఈ నిమ్మరసం, బేకింగ్ సోడా లేదా కర్పూరం చిట్కాలను పాటించవచ్చు. ఈ చిన్న చిన్న చిట్కాలను పాటించడం ద్వారా వర్షాకాలంలో మీ దుస్తులు తాజాగా, సువాసనభరితంగా ఉండేలా చూసుకోవచ్చు.

# పండ్లను కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?



పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మంచివో మనందరికీ తెలుసు. డాక్టర్లు సైతం ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని చెబుతారు. కానీ చాలా మంది పండ్లను కోసి కొన్ని గంటల తర్వాత తింటారు. అయితే కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకపోతే అది మన శరీరం పై చెడు ప్రభావాన్ని చూపుతుంది.


పండ్లు మన శరీరానికి మంచివని అందరికీ తెలుసు. ప్రతిరోజ పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటివి పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. పండ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని వైద్యులు సూచిస్తారు. కొన్నిసార్లు మనం పండ్లను కోసి అలాగే ఉంచుతాం. ఆఫీసులు, ఏదైన ప్రయాణ సమయాల్లో కోసి తీసుకెళ్తుంటారు. కొంతమంది కోసి ఫ్రిజ్‌లో పెడతారు. కొన్ని గంటల తర్వాత వాటిని తింటారు. కానీ కోసిన పండ్లను ఎంతసేపట్లో తినాలి..? అవి ఎంతకాలం మంచిగా ఉంటాయి అనేది చాలా మందికి తెలియదు. ఇవి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**పండ్లు తినడానికి సరైన సమయం ఏమిటి?**

పండ్లను ఏ సమయంలో తిన్న మంచిదేనని నిపుణులు అంటున్నారు. అయితే కొన్నింటిని ఉదయం ఖాళీ కడుపుతో, మరికొన్నింటిని రాత్రి వేళలో తినకూడదని చెబుతారు. ఏదైనా సరే మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు.

**కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?**

కోసిన వెంటనే పండ్లు చెడిపోవు. కానీ వాటిని ఎంత త్వరగా తింటే అంత మంచిది. నిజానికి కోసిన పండ్లలో ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది. వేసవి, వర్షాకాలం సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉత్తమ సమయాలు. ఈ సీజన్లలో కోసిన పండ్ల వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎక్కువ సేపు నిల్వ చేయకుండా వీలైనంత త్వరగా వాటిని తినాలి. పండ్ల నుండి అన్ని పోషకాలను పొందడానికి వాటిని కోసిన అరగంటలోపు తినడం ఎల్లప్పుడూ మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.



# మహిళలు.. ఈ వ్యాయామాలతో పీరియడ్స్ నొప్పి దూరం..

ఋతుక్రమ నొప్పి నుండి ఉపశమనం పొందడానికి సున్నితమైన వ్యాయామం గొప్ప మార్గం. కొన్ని ప్రభావవంతమైన వ్యాయామాలలో పెల్విక్ టిల్ట్‌లు, నడుము, గ్లూట్ స్ట్రెచింగ్‌లు, పిల్లల భంగిమ వంటి యోగా భంగిమలు ఉన్నాయి. నడక, ఈత, తేలికపాటి కార్డియో కూడా రక్త ప్రసరణను మెరుగుపరచడం, సహజ నొప్పి నివారణ మందులుగా పనిచేసే ఎండార్ఫిన్‌లను విడుదల చేయడం ద్వారా సహాయపడతాయి.

**పెల్విక్ టిల్ట్స్ :**

మీ మోకాళ్లను వంచి, పాదాలను నేలపై ఉంచి మీ వీపు మీద పడుకోండి. మీ పొత్తికడుపు కండరాలను నిమగ్నం చేస్తూ, మీ పెల్విస్‌ను మెల్లగా పైకి వంచండి. కొన్ని సెకన్ల పాటు అలాగే ఉండి, ఆపై విశ్రాంతి తీసుకోండి. దీన్ని 1015 సార్లు పునరావృతం చేయండి. ఇలా చేస్తే ఋతుక్రమ నొప్పి నుంచి బయటపవచ్చు.

**నడుము కింది భాగం, గ్లూట్ స్ట్రెచ్:**

మీ కుడి పాదాన్ని ముందుకు, ఎడమ పాదాన్ని వెనుకకు ఉంచి, మడమను పైకి లేపి ప్రారంభించండి. మీ ముందు మోకాలిని వంచి, మీ చేతులను తలపైకి చాచండి. సాగదీసేటప్పుడు మీ తుంటిని కుడి వైపుకు బయటికి కదిలించండి. దీనివల్ల పీరియడ్ పెయిన్ దూరం అవుతుంది.

**పిల్లల భంగిమ:**

నేలపై మోకరిల్లి మీ మడమల మీద తిరిగి కూర్చోండి. ముందుకు వంగి, మీ మొండెంను మీ తొడల మధ్య ఉంచండి. మీ చేతులను ముందుకు చాచండి లేదా వాటిని మీ వైపులా విశ్రాంతి తీసుకోండి. ఈ భంగిమను కొన్ని నిమిషాలు పట్టుకోండి. ఈ భంగిమ ద్వారా ఋతుక్రమ నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఇతర ఉపయోగకరమైన వ్యాయామాలు:**

సున్నితమైన యోగా భంగిమలు కండరాలను సడలించడానికి మరియు ఉద్రిక్తతను తగ్గించడానికి సహాయపడతాయి. చురుకైన నడక రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు నొప్పిని తగ్గిస్తుంది. నీటిలో ఈత సామర్థ్యం మద్దతు, సున్నితమైన వ్యాయామాన్ని అందిస్తుంది. కొన్ని పైలేట్స్ వ్యాయామాలు కోర్ కండరాలను బలోపేతం చేస్తాయి మరియు భంగిమను మెరుగుపరుస్తాయి.

**ముఖ్యమైన విషయాలు:**

ఏదైనా వ్యాయామం నొప్పిని కలిగిస్తే, ఆగి విశ్రాంతి తీసుకోండి. భారీ వ్యాయామాలు కొన్నిసార్లు తిమ్మిరిని మరింత తీవ్రతరం చేస్తాయి. పుష్కలంగా నీరు త్రాగడం వల్ల కండరాల తిమ్మిరిని నివారించవచ్చు. హీటింగ్ ప్యాడ్ వేయడం లేదా వెచ్చని స్నానం చేయడం కూడా ఉపశమనం కలిగిస్తుంది.





# ఓజీ టైటిల్ విషయంలో నిర్మాత ఆసక్తికర వ్యాఖ్యలు..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' భారీ అంచనాల నడుమ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందే అద్భుతమైన హైప్ క్రియేట్ చేసుకున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా, ప్రీమియర్స్‌తోనే ప్రభంజనం సృష్టించి, అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారానే రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో చిత్ర బృందం ఆనందంలో మునిగిపోయింది. విడుదల రోజునే రెండు షోలు పూర్తయ్యాక టీమ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాత డీవీవీ దానయ్య మాట్లాడుతూ, 'ఓజీ' టైటిల్ వెనకున్న ఆసక్తికర విషయాన్ని బయట పెట్టారు.

# మూడు నిమిషాల ముప్పై సెకన్స్‌తో ప్రభాస్ మూవీ ట్రైలర్..



పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' నుంచి ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటికే గ్లిమ్స్, టీజర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమాకు సంబంధించి ఫుల్ లెంగ్త్ ట్రైలర్‌ను అక్టోబర్ 2న విడుదల చేయబోతున్నారు. అయితే ట్రైలర్‌ను యూవీ క్రియేషన్స్ భారీగా ప్లాన్ చేస్తోంది. అదే రోజు విడుదల కాబోతున్న 'కాంతారా ఛాప్టర్ 1' సినిమాతో పాటు 'ది రాజా సాబ్' ట్రైలర్‌ను థియేటర్లలో స్క్రీన్ చేయనున్నారు. ఇప్పటికే ఈ ట్రైలర్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సుమారు 3 నిమిషాల 30 సెకన్ల నిడివి ఉన్న ఈ ట్రైలర్‌కు U/A సర్టిఫికెట్ లభించింది.ఈసారి డైరెక్టర్ మారుతి, టీజర్‌లో చూపించిన రొమాంటిక్, కామెడీ షేడ్స్‌కి భిన్నంగా, హారర్ - యాక్షన్ ఎలిమెంట్స్‌తో కూడిన ట్రైలర్‌ను రెడీ చేశాడట.

# కోట్లకు మహారాణి.. ఈ సింగర్ ఆమె..



ఆ స్టార్ హీరోయిన్ వల్ల నా సీన్స్ మొత్తం కట్ చేశారు.. షాకింగ్ కామెంట్స్ చేసిన మమతా మోహన్ దాస్


పై ఫొటోలో కనిపిస్తున్న ఆమె ఎవరో కాదు బాలీవుడ్ స్టార్ సింగర్ నేహా కక్కర్. నేహా కక్కర్ జూన్ 6, 1988న ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్‌లో జన్మించింది. తండ్రి రిషికేశ్ కక్కర్. తల్లి నీతి కక్కర్. సోదరుడు టోనీ కక్కర్ సంగీత దర్శకుడు. సోదరి సోను కక్కర్ సింగర్. ఉత్తరాఖండ్ ప్రాంతానికి చెందిన నేహా కక్కర్.. ఆ తర్వాత కుటుంబంతో కలిసి ఢిల్లీకి మకాం మార్చింది. చిన్న వయసులోనే పాటలు పాడడం ప్రారంభించింది నేహా కక్కర్. చిన్నప్పటి నుంచే అనేక కచేరీలలో పాటలు పడింది. ఆమె సోదరి సోను కక్కర్‌తో కలిసి ఆలయాల్లో భజనలు, కీర్తనలు పాడింది. చిన్నవయసులోనే నేహా కక్కర్ కుటుంబం ఎన్నో ఆర్థిక సమస్యలను ఎదుర్కొంది. ఆమె తండ్రి రిషికేశ్‌లో తన సోదరి చదివిన పాఠశాల ముందు సమోసాలు అమ్మేవాడని గతంలో నేహా కక్కర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ప్రస్తుతం నేహా ఆస్తుల విలువ రూ . 65కోట్లకు పైగానే ఉన్నాయని తెలుస్తుంది. నేహా కక్కర్ 2005 సంవత్సరంలో 'ఇండియన్ ఐడల్' సీజన్ 2 షోతో తన కెరీర్‌ను ప్రారంభించింది. ఆ తర్వాత, ఆమె అనేక బాలీవుడ్ పాటలు పాడింది. ప్రస్తుతం బీటౌన్ ఇండస్ట్రీలో టాప్ సింగర్ గా స్థానం సంపాదించుకుంది. నేహా కక్కర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఫోటోలు, వీడియోలతో అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు.



# బ్లాక్ బస్టర్ మిస్సైన హీరోయిన్..

టాలీవుడ్ లో ఎంతో మంది కుర్ర హీరోఅిప్పుడు ఇండస్ట్రీలో ఆమె సెన్సేషన్. టీనేజ్ లోనే సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. ఫస్ట్ మూవీతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. తర్వాత తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉండగానే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన నటించే ఛాన్స్ వచ్చింది. కానీ కొన్ని కారణాలతో ఆ మూవీని రిజెక్ట్ చేసింది. ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో దూసుకుపోతుంది. నితిన్, సమంత నటించిన అఆ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. అలాగే శర్వానంద్ జోడిగా శతమానం భవతి, ఉన్నది ఒకటే జిందగి, కృష్ణార్జున యుద్ధం, తేజ్ ఐలవ్యూ, హలో గురు ప్రేమకోసమే వంటి హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. నిఖిల్ సరసన కార్తికేయ 2 సినిమాతో పాన్ ఇండియా బ్యూటీగా మారింది. అదే సమయంలో బటర్ ఫ్లై, 18 పేజీస్ వంటి లేడి ఓరియెంటెడ్ చిత్రాల్లో నటించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే రామ్ చరణ్, సుకుమార్ కాంబోలో వచ్చిన రంగస్థలం సినిమాలో ముందుగా కథానాయికగా ఎంపికైందట. కానీ కొన్ని కారణాలతో ఈ మూవీని రిజెక్ట్ చేసిందట. చివరకు ఆమె స్థానంలోకి సమంత వచ్చింది. ఇటీవలే కిష్కంధపురి చిత్రంతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే పరదా చిత్రంలోనూ నటించింది. ఇవే కాకుండా ఈ ముద్దుగుమ్మకు ఇప్పుడు మలయాళంలోనూ వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇటీవలే జానకి వర్సెస్ కేరళ చిత్రంతో నటిగా ప్రశంసలు అందుకుంది.

# అబ్బురపరుస్తున్న జేమ్స్ కామెరూన్ అవతార్ 3 ట్రైలర్.. అగ్నితో ఆట..




హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ రూపొందించిన అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'అవతార్' సిరీస్ నుండి మూడవ భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్ ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ తెలుగు భాషలో కూడా విడుదల కావడం తెలుగు సినీ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించింది. 'అవతార్: ది వే ఆఫ్ వాటర్'లో సముద్ర తెగను చూపించిన జేమ్స్ కామెరూన్, ఈసారి 'యాష్ పీపుల్' అనే భయంకరమైన అగ్ని గిరిజన తెగను పరిచయం చేశారు. వీరు అగ్నిని ఆరాధిస్తూ.. యుద్ధానికి దుర్మార్గమైన రీతిలో సిద్ధపడే తెగగా ట్రైలర్‌లో చూపించారు. పండోరా భవిష్యత్తుకు వీరు ప్రధాన ముప్పుగా నిలవనున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**